


## కన్నుల పండుగగా రామయ్య కళ్యాణం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 22, జనవరి 2024 16 పేజీలు




### అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ముస్తాబైన

# దక్షిణ అయోధ్య

**నేడు భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజలు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** నేడు రామచంద్రుని జన్మస్థలమైన అయోధ్యలో జరగనున్న బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరాముడు నడయాడిన పుణ్యప్రదేశం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ముస్తాబైంది. దేవస్థాన అధికారులు ప్రత్యేక పుష్ప, దీపాలంకరణ చేశారు. కాగా నేడు పలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి 7.30 నిమిషాలకు వరకు బేడా మండపంలో సువర్ణ పుష్పార్చన, అదేవిధంగా 7.30 నిమిషాల నుండి 10.30 నిమిషాల వరకు ప్రచార రథంతో ఆలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు, అక్కడి నుండి తిరిగి ఆలయం వరకు అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహించడం జరుగునని దేవస్థాన అధికారులు తెలిపారు.

2లో..




2లో..

# అధికారులు జవాబు దారీగా ఉండాలి

**క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించండి**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త ః
అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ అధికారులు జబాబు దారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు



2వ పేజీలో...

## ధర్మారం బేస్ క్యాంపు మీద దాడి మేమే చేశాం

-ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత

**చర్ల, ప్రభాతవార్త :** జనవరి 16న ధర్మారంలో పీఎల్‌జీఏ బేస్ క్యాంపుపై దాడి చేసిన ఘటనలో వీరోచితంగా పోరాడి ముగ్గురు కామ్రేడ్‌లు అమరులయ్యారని, ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం



## పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ముమ్మరంగా ఓటర్ సవరణ ప్రత్యేక ప్రచార కార్యక్రమం

16లో...

### కాకర్లపల్లి గ్రామంలో

# విషాదం

**ప్రమాదవశాత్తు గోతిలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి**

సత్తుపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలోని హరిజన వాడకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హరిజనవాడకు చెందిన మహేష్, నాగమణి దంపతుల కుమారుడు కోలా సిద్దార్ధ (11) ఐదవతరగతి,



2లో..

# అధికారులు జవాబుదారీగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు 24+7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునః ప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్‌లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం ఉండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యతప్రమాణాలతో అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30పడకల నుండి 100పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్‌భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్‌లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, పెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్‌గూడెంలో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎస్‌సీ, ఎస్ఆర్ఎస్పీ మంజూరు పనుల పురోగతిపై నివేధిక సమర్పించాలన్నారు. పెద్దతండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్న వెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మీ పథకంతో మహిళల ప్రయాణీకులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలుక వెళ్ళే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలోవ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్‌కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశువైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెంలలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనాల విషయమై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరు కానీ అంగన్వాడీ భవనాలు ఈజీఎస్‌లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరైన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్దమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తి అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనులు పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ముస్తాబైన దక్షిణ అయోధ్య

**(మొదటి పేజీ తరువాయి..)**

అదేవిధంగా శోభాయాత్ర నందు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, శోభాయాత్ర నందు కాషాల జెండాలు ఏర్పాటు చేయబడునని, ఆలయం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు సంక్షేమ రామాయణ హవనం నిర్వహించుట, సాయంత్రం 4 గంటల నుండి 5.30నిమిషాల వరకు ఆలయ ప్రాంగణంలో సుందరాకాండ పారాయణము నిర్వహించడం, సాయంత్రం 5.30 నిమిషాల నుండి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించడం జరుగునని వెల్లడించారు. ముఖ్యంగా విశేష కార్యక్రమాలలో భాగంగా ఆలయ ప్రాంగణం, ప్రచార రథమునకు పూలతో అలంకరణ చేయుట, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విచ్చేయు భక్తులకు ప్రసాదంగా బెల్లం పొంగలిని ఉచిత ప్రసాద వితరణ చేయుట, ఆలయం లో ఉత్సవ శోభను ఇనుమడింపజేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాల్సిందిగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు.

# కాకర్లపల్లి గ్రామంలో విషాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇస్రం శ్రీను, గంగ దంపతుల కుమారుడు ఇస్రం వికాష్ (9) మూడవ తరగతి చదువుతున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో వీరు ఆదవిడుపుగా బాతుపిల్లతో ఆడుకుంటూ సమీపంలో ఉన్న నీటితో నిండి ఉన్న గుంతలో పడ్డారు. అనంతరం విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పిల్లలు మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. అక్కడి నుండి ప్రైవేటు ఆస్పత్రికి కూడా తీసుకెళ్లడంతో అక్కడ కూడా వైద్యులు మృతి చెందారు అని చెప్పడంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. అప్పటి వరకు కళ్ల ముందు ఆల్లారు ముద్దుగా ఆడుకుంటున్న పిల్లల్ని చూసిన తల్లిదండ్రులు కొద్ది సేపటిలోనే మృత్యువు బాతుపిల్ల రూపంలో వెంటాడి పిల్లలు గోతిలో పడి మృత్యువాత పడటాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్నారులు కళ్లముందే మృతి చెందడంతో తల్లిదండ్రుల రోధన అరణ్యరోధనగా మారింది. గ్రామంలో గత రెండేళ్ల క్రితం సిసి రోడ్లకు మొరం మట్టి కోసం గోతులు తవ్వి అలాగే వదిలేయడంతో ఆ గోతిలో నీరు చేరడంతో పిల్లలు ఆ గోతుల లోతుతెలియక అందులో పడి మృత్యువాతకు గురయ్యారని స్థానికులు పేర్కొంటున్నారు. మృత్యువాతపడిన విద్యార్థుల తల్లిదండ్రులు కోలా సిద్దార్థ తండ్రి మహేష్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వికాస్ తండ్రి శ్రీను వ్యవసాయ కూలీ పనులకు వెళుతూ జీవనం గడుపుతున్నారు. ఇద్దరు పిల్లలు అర్థంతరంగా మృత్యువాత పడటంతో వీరి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

**కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే :**

కాకర్లపల్లి గ్రామంలోని హరిజన వాడకు చెందిన కోలా సిద్దార్థ, ఇస్రం వికాష్ అనే ఇద్దరు విద్యార్థులు ప్రమాద వశాత్తు గోతిలో పడి మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు వారి స్వగృహాలకు వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న పిల్లలు ప్రమాద వశాత్తు మృతి చెందడం వల్ల ఎమ్మెల్యే డా. రాఘమయి తీవ్ర మనస్థాపం చెందారు. నిరుపేద కుటుంబాలైన వీరికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని చిన్నారుల తల్లిదండ్రులతో అన్నారు. సంఘటనా ప్రదేశానికి సత్తుపల్లి సిఐ జె. మోహన్‌బాబు ఆదివారం సాయంత్రం వెళ్లి పరిశీలించి మృతి చెందిన విద్యార్థుల గురించి ఆరా తీశారు. పైన తెలిపిన కోలా సిద్దార్థ (11) ఐదవతరగతి, ఇస్రం ఇస్రం వికాష్ (9)లు బాతు పిల్లతో ఆడుకుంటూ పక్కనే ఉన్న నీటితో నిండిన గోతిలో ప్రమాద వశాత్తు పడటంతో మృతి చెందారని సిఐ మోహన్‌బాబు తెలిపారు. తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు అందాల్సి ఉందని, దర్యాప్తు చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ధర్మారం బేస్ క్యాంపు మీద దాడి మేమే చేశాం

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్భంద కాండకు ఆపరేషన్ (క్రధార్) అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతోనే ధర్మారం పోలీసు క్యాంపుపై దాడి చేశామని, ఈ దాడికి పూర్తి బాధ్యత కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, రాష్ట్ర హోం మంత్రి విజయ్‌శర్మలే బాధ్యత వహించాలని మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో తెలిపారు. సుమారు ఆరు గంటల పాటు సాగిన ఈ వీరోచిత పోరాటంలో అమూల్యమైన ముగ్గురు కామ్రేడ్‌లు అమరులయ్యారని, వీరిలో కరిగుండంకు చెందిన కటకం దేవాల్ (కంపెనీ కమాండర్), సుక్మా జిల్లా చింతగుప్ప గ్రామానికి చెందిన కామ్రేడ్ మూసిక విక్రం (వందా), యర్రం గ్రామానికి చెందిన మడకం దేవాల్ వీరి ముగ్గురు పీఎల్‌జీఏలో వివిధ హోదాల్లో పనిచేశారని అన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది పోలీసులు చనిపోయి, గాయపడ్డారని, వీరు పేద, మధ్యతరగతి వర్గాల నుండి వచ్చిన వారేనని, చదువుకుని ఉద్యోగాలు లేక సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ,సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్ వంటి ప్రజా వ్యతిరేక పోలీసు విభాగాల్లో చేరి ఇటువంటి ఘటనల్లో దోపిడి వర్గాల కోసం తమ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు వారి కుటుంబాలకు మా సానుభూతిని తెలియజేస్తున్నామని, ఈ సందర్భంగా తెలియజేసేదేంటంటే చదువుకున్న యువత ఇటువంటి ప్రజా వ్యతిరేక పోలీసు దళాల్లో చేరవద్దని, వేరే ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోరాడాలని కోరారు. ఇంత జరిగినా ఈ ఘటనపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకుండా తేలు కుట్టిన దొంగలా ఉండిపోయిందన్నారు. బీజేపీ



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దేశంలోని వనరులను, సంపదను ప్రభుత్వరంగ సంస్థలను వేగంగా కార్పొరేట్‌లకు అప్పగిస్తూ ఇది అభివృద్ధి అని, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందన్నారు. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒడిస్సా, మహారాష్ట్ర లలో ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను, ప్రకృతి వనరులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం వేలాది పోలీసు క్యాంపుల నిర్మాణం చేస్తుంది ఆపరేషన్ సమాధాన్ పేరుతో ఆదివాసీ గ్రామాలకు అండగా నిలుస్తున్న మావోయిస్టులను అణచి వేసేందుకు పూనుకుంటుంది. మావోయిస్టు పార్టీ నిస్వార్థంతో అణన్యత్యాగాలతో ప్రజల మీద ఆధారపడుతూ ప్రత్యామ్నాయ వ్యవస్థ నిర్మాణాల కోసం ముందుకు పోతుంది. ఈ క్రమంలో మావోయిస్టు ఉద్యమాన్ని అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత దోరణిని అవలంభిస్తుంది. ధర్మారం క్యాంపు మీద జరిగిన దాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగిందని అభివర్ణిస్తూ రైతులు, వ్యాపారులు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనార్టీలు, విద్యార్థులు, యువకులు, మేధావులు, అందరూ కలిసి కట్టుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఫాసిస్టు దుర్మార్గ మారణకాండకు వ్యతిరేకంగా కలిసి పోరాడదాం, బీజేపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని, దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# కులం పేరుతో దూషిస్తూ దాడిచేసిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం,జనవరి 21, ప్రభాతవార్త :**

ఎటువంటి ఫిర్యాదు లేకుండానే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు, బీడీ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి వినయ్‌కుమార్ ఆదివారం ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వినయ్‌కుమార్ మాట్లాడుతూ.... ఈ నెల 14న పాలేరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో వీధి కుక్క 2సంవత్సరాల బాలుడిని తీవ్రంగా కరవి గాయపరచడంతో కాలనీ వాసులు ఆవేదనతో అధికారులు పట్టించుకోవడం లేదని సోషల్ మీడియాలో రంగస్థలం వాట్సాప్ గ్రూపులో వస్తే... నేను కూడా స్పందించి గ్రామ సెక్రటరీ మిగతా సిబ్బంది తక్షణమే స్పందించి కుక్క కరచిన బాలుడికి చికిత్స అందించాలని, కుక్కల బెడద లేకుండా నివారణ నిమిత్తం జిల్లా అధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని వాట్సాప్ గ్రూప్‌లో మెస్సేజ్ చేశానని, ఈ నెల 16న కూసుమంచి పోలీస్ అధికారి రాత్రి 7గంటలకు పిలిపించి కుక్క కరిస్తే నీ కెందుకురా అని దుర్భషలాడి మాదిగ కులం పేరుతో దూషించి కొట్టాడని




వినయ్‌కుమార్ ఆరోపించారు. దూషించి కొట్టిన పోలీస్ అధికారి వలన నాకు ప్రాణభయం ఉందని, అక్రమ కేసు పెట్టినా జైలుకు పంపుతాడని భయపడి ఇట్టి విషయమై జిల్లా సీపీ, రాష్ట్ర ఎస్పీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. జిల్లా అధికారులు విచారణ చేసి సదరు పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాంబాబు, రవీంద్రనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భధ్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

**-పెట్టుబడులకు తెలంగాణ అనువైన రాష్ట్రం -ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం -జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు వరుస భేటీలు -సౌదీ అరేబియా ప్రభుత్వ వర్గాలతోనూ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం -సానుకూలంగా స్పందించిన అనేక సంస్థలు**



**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**

పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రమని, కావున తెలంగాణలో పెటుట్బడులు పెట్టడానికి ముందుకు రావాలని పలు బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు సాధనలో భాగంగా సౌదీ అరేబియాలె పర్యటిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం జెడ్డాలో పలు సంస్థ ప్రతినిధులతో రాత్రి వరకు వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. సౌదీ యువరాజు ప్రత్యేక కార్యాలయపు జనరల్ డైరెక్టర్ మహమ్మద్ బిన్ అబ్దుల్లా అల్ రాయెస్‌తో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యి తెలంగాణ విధానాలు, ఐటీ పరిశ్రమకు సహకారం అందించడం వంటి అంశాలపై వివరించారు. సౌదీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆరాంకో సంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశాలపై చర్చలు జరిపారు. ఆసంస్థ పరిశ్రమలు ఏర్పాటు చేయడానినఇ అన్ని రకాల మద్ధతిస్తామని హామీ ఇచ్చారు. అరాంకో కంపెనీ రసాయనాలు, ఇంధన రంగాలకు సంబంధించి అంతర్జాతీయంగా దిగ్గజ సంస్థగా పేరుపొందింది. అలాగే ఆల్ షరీఫ్ గ్రూప్ హోల్డింగ్స్ సంస్థ సీఈఓ ఆల్ షరీఫ్ నవాబ్ బిన్ ఫైజ్ బిన్ అబ్దుల్ హకీమ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఇంజనీర్ సులైమన్‌కేతో సమావేశమై పెట్టుబడులపై మాట్లాడారు. ఈసంస్థ విద్యుత్తు, హస్పెలాటిటీ, రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, ఆవిష్కరణ రంగంలో అగ్రగామిగా ఉంది. కాగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో, జెడ్డా ఛాంబర్స్‌తో ఆహర ఉత్పత్తుల దిగ్గజ సంస్థ అయిన సవోలా గ్రూప్ సిఈఓ వలీద్ ఫతానాతో, సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సీఈఓ, బోర్‌డ సభ్యులతో పెట్రోమిన్ కార్పోరేషన్ ప్రతినిధులతో, బటట్రజ్ఞ హోల్డింగ్ కంపెనీ ఛైర్మన్ మాజెన్ బెట్టర్జీతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికిగానూ ఉన్న అనువైన పరిస్థితుల గురించి మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాల వంటి విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో నిరంతర విద్యుత్తు సరఫరా, పుష్కలమైన నీటి లభ్యత, నాణ్యమైన మానవ వనరులు, మంచి మౌళిక సదుపాయాలు, మెరుగైన కనెక్టివిటీ ఉన్నాయని మంత్రి చెప్పారు. కాగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఆసక్తి కనబర్చాయి. అనేక సంస్థలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగేళ్ళపల్లి రమేష్**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కొమ్మిడి కాంతమ్మ(80) కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగేళ్ళపల్లి రమేష్ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి, 50 కిలోల బియ్యంతో పాటు రూ.5వేల ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ కిషన్, బక్క రవి, గ్రామ వార్డు మెంబర్ గోడిశాల వినయ్ గౌడ్, చల్లా మల్లికార్జున్, సోషల్ మీడియా



అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్, గోడిశాల ప్రదీప్ గౌడ్, కడారి అనిల్ పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాకు గేటు కరవు అసంపూర్తిగా ప్రహరీ పనులు

**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి చాలా చోట్ల కొంత నిర్లక్ష్యం చోటు చేసుకోవడం సహజంగా మారిపోయింది. నిర్ణీత గడువులోగా చేపట్టిన పనులను పూర్తి చేసి వాటిని ఉపయోగంలోకి తేవడంలో ఉదాసీనత కొనసాగుతోంది. సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పట్టింపు లేని ధోరణి కూడా ఇందుకు కొంత కారణం కాకపోదు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో విస్తరించి ఉన్న పలు గిరిజన గ్రామాల్లో వైద్య సేవల విస్తరణకు మట్టెవాడ గ్రామంలో ప్రభుత్వ పల్లెదవాఖానాను నిర్వహిస్తున్నారు. గతంలో ఉన్న సబ్‌సెంటర్ స్థాయిని ఇటీవల పల్లెదవాఖాన స్థాయికి పెంచి ఓ వైద్యాధికారిని కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ పల్లె దవాఖాన ద్వారా నిత్యం ఈ ప్రాంత గిరిజన ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ పల్లెదవాఖాన నిర్వహణ కొరకు ఎన్ఆర్‌హెచ్ఎం నిధులతో నూతనంగా భవన సముదాయాన్ని కూడా నిర్మించారు. ఆ తర్వాత ఆ భ వ న స ము దా య ా ని కి కాంపౌండ్‌వాల్ నిర్మాణం కొరకు పిఎంఎఎజివై నిధులతో పనులు చేపట్టారు. అయితే కాంపౌండ్‌వాల్ నిర్మించి రోడ్డువైపు గేట్ ఏర్పాటు చేయకుండా వదిలేసారు. కాంపౌండ్‌వాల్ కూడా అసంపూర్తిగానే నిర్మించి వదిలేసారు. దీంతో కాంపౌండ్‌కు రక్షణ లేకుండా పోయింది. నిధులు సరిపోను లేక కొంత మేరకే కాంపౌండ్ వాల్ నిర్మించి గేటు ఏర్పాటులో జాప్యం చేస్తున్నారా అన్న విషయం తెలియకుండా ఉంది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి గేట్ ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## నేరాలు-దారుణాలు

## రంజిత్ కుమార్‌కు ప్రతాపరుద్ర ఫౌండేషన్ సన్మానం

**-ఫౌండేషన్‌కు రూ.10వేల విరాళం అందజేసిన రంజిత్ కుమార్**



**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**

మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన చెవుల దేవేందర్-దేవక్క దంపతుల కుమారుడు చెవుల రంజిత్ కుమార్ సిఏలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజిత్ కుమార్‌ను శాలువాతో సన్మానించి షీల్డ్‌ను అందజేసినట్లు ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షులు మెండ మల్లయ్య తెలిపారు. అనాధల సేవలో నేను సైతం నావంతుగా అంటూ రూ.10వేల రూపాయల వినాళాన్ని రంజిత్ కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చెవుల దేవేందర్, ముక్కెర తిరుపతి, ముఖ్య సలహదారులు వేముల సమ్మయ్యలు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం, జనవరి 21, ప్రభాతవార్త**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం నిమ్మగూడెం ఉప సర్పంచ్ తండ్రి జనగాం సమ్మ య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా చిత్రపటానికి పూల మాలవేసి, ఆర్థిక సహయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ పరామర్శలో సర్పంచ్ కండెల ప్రమీల, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బౌతు రాజేందర్, నాయకులు జాడి సడవలి, గరవేణి రాజయ్య, దూలం రమేష్, చీడం వెంకటేష్, జడల కుమారస్వామి, ఇస్లావత్ రఘురాం, పులియాల ప్రకాష్, జాడి విజయ్, బౌతు శంకర్ తదితరులు ఉన్నారు.




# తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించాలి**

**-ప్రేమ్‌చంద్‌నాయక్**

*సారపాక, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన ప్రణాళిక చైర్మన్ ధరావత్ ప్రేమ్‌చంద్ అన్నారు. ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాఘడ్ టేకులపల్లి సేవాఘడ్ టేకులపల్లి సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ .. సేవాలాల్ జయంతి వేడుకలు జరుపుకొనుటకు రూ.10లక్షలు మంజూరు చేయాలని, రాజ్యాంగ బద్ధమైన గిరిజనుల సమస్యలు, హక్కులు పరిష్కరించుకొనుటకు ఎస్టీ కమీషన్‌ను నియమించాలని గిరిజన విద్యార్థులకు విద్యావిధానంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించుటకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన గిరిజన డిక్లరేషన్ అమలు పరచాలని, నామినేటెడ్ చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో బంజారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ఎస్సీ, ఎస్టీ పథకాలకు రూ.12లక్షల సహాయం అందిస్తామని, గిరిజన డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకటనాయక్, బానోత్ హుస్సేన్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు బర్మావత్ హరినాయక్, గోర్‌సిక్యాడిసేన జిల్లా ప్రతినిధి బానోత్ బొజ్జనాయక్, మంగీలాల్‌నాయక్, రామచంద్రునాయక్, భద్రు, నవీన్‌రాథోడ్, రాందాస్‌నాయక్, బోడ రమేష్‌నాయక్, పాపాలాల్, మంగీలాల్, సక్రు, ధనావత్ కృష్ణ, బట్టు హుస్సేన్, బోడ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు బంగారు లాకెట్ బహూకరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి సికింద్రాబాద్‌లోని బోయినపల్లి వాస్తవ్యులు అబ్బరాజు లక్ష్మీవిజయ్‌కుమార్ ముత్యాల కెంపు బంగారు గుండ్లతో కలిగిన లాకెట్‌ను సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఆమె ముందుగా ఈ లాకెట్‌ను దేవస్థాన అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు దేవస్థానం అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేసి ప్రసాద వితరణ గావించారు. ఈ లాకెట్ విలువ రూ.1,58,000లుగా ఉంటుందని దేవస్థాన అధికారులు వెల్లడించారు.

# ఆ జ్ఞాపకాలన్ని మధురాతి మధురం

**దుమ్ముగూడెంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 2006 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దుమ్ముగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు చదువుకున్న విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనంలో కలిసి, ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఆలనాటి మధురమైన తీపి జ్ఞాపకాలను జ్ఞాప్తిక చేసుకుంటు ఆనందంగా గడిపారు. తమకు విద్య బుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం జీవితంలో తము స్థిర పడిన విషయాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పాఠశాల హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, సుశీల, సత్యవేణి, రజిణి, పద్మ, ఉషరాణి, పద్మ, శాస్త్రి, అటెండర్ రమణమ్మ, పూర్వ విద్యార్థులు, దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మాడి రాజేష్, చుక్క నాగార్జున, లంక శివ, పవన్, నాగేష్, సంతోష్, గౌరీ శంకర్, గాయత్రి దేవి, సుశ్మిత, శైలజ, తరంగిణి తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితులకు వితరణ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలంలోని మారయాగూడెం గ్రామానికి చెందిన కారం రామకృష్ణ అనే వ్యక్తికి చెందిన పూరి ఇల్లు ఈనెల 17వ తేదీన ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై దగ్ధం అయ్యింది. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆ కుటుంబానికి బియ్యం, నిత్యవసర వస్తువులను అందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు బోరం నవీన్, కనకం శ్రీకాంత్, షేక్ అజీజ్, సీపీఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సొంది వీరాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మణి టెక్స్ టైల్ యాజమాని సరెళ్ళ కుమార్‌కు చెందిన ద్విచక్ర వాహనం ఆదివారం చోరీకి గురైయింది. లక్ష్మీనగరంలోని కుమార్‌కు చెందిన బట్టల దుకాణం ముందు ద్విచక్ర వాహనాన్ని ఉంచగా గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనాన్ని అపహరించుకుని వెళ్లారు. దీంతో బాధితుడు దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

అయోధ్యలోని బాల రాముని ప్రతిష్ట మహోత్సవం పురసన్కరించుకొని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామివారి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు రాజాగోపాల చార్యులు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు హరే రామ సంకీర్తన, హనుమాన్ చాలీసా పారయణం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆదివాసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వితరణ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ము గూడెం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆదివాసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వ ఇంజనీర్ కే.వెంక టేశ్వర్లు (కేవీ) రూ.15వేలను ఆదివారం నిర్మాణ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఆదివాసీల సమస్యల సమావేశాల కోరకు, ఉద్యమ కార్యచరణల కొరకు కమ్యూనిటీ భవనాలు చాలా అవసరమని, ఇటువంటి భవనలు భద్రాచలం నియోజకవర్గవం వ్యాప్తంగా అన్ని మండలాలలో నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొర్స రామచంద్రయ్య, గ్రామ పెద్దలు రేసు జానకి రామయ్య, రేసు వీర స్వామి, కల్లూరి ప్రసాద్, రామాచారి, రేసు రాంబాబు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

**-వాలిబాల్ పోటీలను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుమ్ముగూడెం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని, మాట్లాడుతూ.. యువత క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని, దుమ్ముగూడెం మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో 45 టీంలు పాల్గొనడం ఆనందించ దగ్గ విషయమని ఆయన అన్నారు. దుమ్ముగూడెం పిహెచ్‌సి పక్కన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కంప్లెక్స్ నిర్మాణ దశలో ఉందని, మరో రెండు, మూడు నెలలో నిర్మాణం పూర్తి అవుతుందని, తద్వారా దుమ్ముగూడెం మండలంలోని యువతకు స్పోర్ట్స్ కంప్లెక్స్ అందుబాటులోకి వస్తుందని, టెబుల్ టెన్నిస్, వాలీబాల్, షటిల్, రన్నింగ్ ట్రాక్ అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఓపెన్ జిమ్ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నామని, యువత క్రీడాలతో విద్యలో కూడా రానించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని భద్రాచలం ఏఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా అంజుపాక, మరెడుబాకలు ఆడే వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, ఎస్ఐలు కేశవ రావు, గణేష్, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయా నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# పేద పిల్లలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

*బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త*

గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి సిజిఎం చర్చ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆళ్లపాడులో 170 మంది పేదల పిల్లలకు కొన్ని నిత్యావసర వస్తువులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురించి జడ్పిటిసి సుధీర్‌బాబు, ఆళ్లపాడు సర్పంచ్ తిరుపతిరావులు గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, సర్పంచ్ మర్రి తిరుపతి రావు, బోనకల్ పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, ఆళ్లపాడు పాస్టర్ నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దొంగ తనానికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

## దొంగ వద్ద నుండి రూ.3,20,000 సొత్తు స్వాధీనం

*సత్తుపల్లి, జనవరి 21,ప్రభాతవార్త:*

జల్సాలకు అలవాటు పడి మోటార్ సైకిళ్లపై దర్జాగా తిరుగతూ పట్టపగలు వీధుల్లో మరియు ఇళ్లలో మహిళల మెడల్లో గొలుసుల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. శనివారం సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో పో లీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న దొంగను గమనించి పోలీసులు అదుపులోకి తకీసుకొని విచారించగా దొంగ చేసిన దొంగతనాలన్నీ పోలీసులకు వివరించారు. సత్తుపల్లి సిఐ జె. మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం వేంసూరు మండలం, లచ్చన్నగూడెం గ్రామానికి చెందని ఇమ్మడి రాము అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ తిరుగుతున్నాడు. అతడిని విచారించగా చేసిన దొంగతనాలను బయట పెట్టాడు. 2023 ఫిబ్రవరిలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి పుష్పవతి ఇల్లు ఊడుస్తుండగా ఆమె మెడలో ఉన్న నానుతాడుని లాక్కొని మోటార్ సైకిల్‌పై పారిపోయాడు. 2023 జూలైలో పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు జంగాల కనకరత్నం ఇంట్లోకి వెళ్లి ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. 2023 అక్టోబర్‌లో పట్టణంలోని డా. రమాకాంత్ హాస్పిటల్ రోడ్డులో బొమ్మారెడ్డి విజయలక్ష్మి మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని మోటార్ సైకిల్‌పై పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుండి 20 గ్రాముల బంగారు ముద్ద, 34 గ్రాముల బంగారు ముద్ద, బజాజ్ పల్సర్, మొత్తం ఇమ్మడి రాము వద్ద స్వాధీనం చేసుకున్న సొత్తు రూ. 3,20,000 ఉంటుందని సిఐ మోహన్‌బాబు తెలిపారు. దొంగను చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఐ కురుష్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ చెన్నారావు, కానిస్టేబుల్ నరేష్, సిబ్బందిని సిఐ మోహన్‌బాబు అభినందించారు.

# వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, ప్రమాణంపై అవగాహన కల్పిస్తున్నాం

*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*



వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, ప్రమాణం గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ది నేషనల్ కన్స్యూమర్ రైట్ కమీషన్ జిల్లా చైర్మన్ శ్యాం అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిదని, సముచిత రేటులో నాణ్యత సేవలు కలిగి ఉండాలని, ఫోరంలో వినియోగదారుల సమస్యలు ఉంటే తెలియజేస్తే పరిహారం పొందే విధంగా కృషి చేస్తామని అన్నారు. డాక్టర్ వాసంతి, చంద్రకళ, ఇమాం, రాజు పాల్గొన్నారు.

# ఫిట్స్‌వచ్చి వ్యక్తి మృతి

*పాల్వంచ రూరల్, జనవరి 21 - ప్రభాతవార్త:*

చికెన్ షాపులో పనిచేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన బానోత్ భద్రు కుమారుడు బానోత్ మోతిలాల్ (40) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ తరచూ ఫిట్స్ వస్తుంది. ప్రతీరోజు మాదిరిగానే ఆదివారం కూడా జగన్నాథపురంలోని గంధం ఏడుకొండలు చికెన్‌షాపులో పనికి వెళ్లి పని చేస్తుండగా ఉదయం10.30 గంటల సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడు. వెంటనే అక్కడే పనిచేస్తున్న బదావత్ భాస్కర్, షాపు యజమాని ఏడుకొండలు వెంటనే 108 అంబులేన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయమై మృతుడి తండ్రి నాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉడతాభక్తిగా రామరసం పంపిణీ

*పాల్వంచ అర్బన్, జనవరి 21 - ప్రభాతవార్త:*




అయోధ్యలో రామమందిరం బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పాల్వంచలో పెద్దఎత్తున రథయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉడతా భక్తిగా రథయాత్రలో పాల్గొన్న భక్తులకు రామరసం (బెల్లం పానకం)ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణలక్ష్మి జ్యువెలరీ యజమాని నాగరాజును పట్టణ ప్రముఖులు, భక్తులు అభినందించారు.

# వైభవంగా శ్రీరామ శోభాయాత్ర

*ములకలపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :*



అయోధ్యలో సోమవారం బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకుని ముందురోజు మండల కేంద్రమైన ములకలపల్లిలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర నిర్వాహకులు ఆదివారం శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రలో సీతారాముల ఉత్సవమూర్తులను ఉంచి గ్రామపురవీధుల్లో కలియతిరిగి శోభాయాత్ర చేశారు. శోభాయాత్రలో ముందువరుసలో మహిళలు, చిన్నారులు కోలాట నృత్యాలు చేస్తుండగా భక్తులు శ్రీసీతారాముల ఉత్సవమూర్తులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ యాత్ర గ్రామపురవీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# సాకేతపురం ఆంజనేయస్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శోభయాత్ర

*సారపాక, ప్రభాతవార్త :*



శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ఆదివారం సారపాకలోని సాకేతపురి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్ర నయనానందకరంగా సాగింది. సారపాక ఆలయ ప్రాంగణం నుండి మొదలై పురవీధుల మీదుగా ముత్యాలమ్మపేట, తాళ్ళగొమ్మూరు, మసీదు ఏరియా ప్రాంతంలో సాగిన ఈ శోభాయాత్రలో సుమారు 500ల మంది భక్తులు పాల్గొని రామనామ సంకీర్తనలతో శోభాయాత్ర సాగింది. ఈ శోభాయాత్రలో బిలియంట్ విద్యాసంస్థలకు చెందిన చిన్నారులు శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వాముల వేషధారణ చూపరులకు కనువిందు చేసింది. మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏ.వీ.సుబ్రహ్మణ్యం, కామేశ్వరరావు, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, జలగం చంద్రశేఖర్, చుక్కపల్లి బాలాజీ, నాగభూషణం, సత్యనారాయణ, కొరకంటి శ్రీను, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కనకమేడల హరిప్రసాద్, ఏనుగుల వెంకటరెడ్డి, బిజ్జ వెంకటరామిరెడ్డి, కేశగాని శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# డాక్టరేట్‌ని అందుకున్న సేవా మూర్తులు సైదులు

*ముదిగొండ,జనవరి 21, ప్రభాతవార్త :*



యరకల సైదులు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించినది యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ న్యూయార్క్ వారు ఆదివారం బేగంపేట మారి గోల్డ్ హోటల్‌లో న్యూమాంక్స్ కుంగ్‌ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైదులుకు డాక్టరేట్ పట్టాను కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కీ యాల్మస్ అర్హన్ ఒఖాన్ చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత సైదులు మాట్లాడుతూ.... డాక్టరేట్ పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకు డాక్టరేట్ ప్రధానంతో సామాజిక సేవలో తనకు బాధ్యత మరింత పెరిగిందన్నారు. తన డాక్టరేట్‌ను ప్రజలకు అంకితం చేస్తున్నారు. ఇంకా పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డాక్టరేట్ ప్రధానం చేసిన యూనివర్శిటీ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్‌ఫు ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు డా॥ ఎంఎస్ రవికుమార్, సినీ హీరోలు డా॥ నరేష్, డా॥ జయసుధ, పవిత్ర, లోకేష్, డా॥ మాదాల రవికుమార్, శివమణి, నవీన్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంత్‌రాజ్, ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు గనగాని నర్సింహా, రాష్ట్ర కమిటీ సభ్యులు డా॥ వెంకటేశ్వర్లు, డా॥ ఆకవరం లక్ష్మణచారి, ఎలిమినేటి జహంగీర్, కల్వల నరేష్, బుంగపట్ల యాకయ్య , దుబ్బేటి సోంబాబు గౌడ్, గిరగాని వీరేందర్, ఆచారి, జైపాల్ నాయక్ తదితరులున్నారు. డాక్టరేట్ పొందిన యరకల సైదులుకి ప్రజలు అభినందనలు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఉనికి కోసమే

## బిఆర్ఎస్ పాకులాట

## కాంగ్రెస్ జెట్ స్పీడ్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ స్పీడ్ బ్రేకర్లు ఏం చేయలేవు

## బిపి నాయక్

*బోనకల్, జనవరి 21, ప్రభాతవార్త*



చింత చచ్చినా పులుపు చావలేదని, బిఆర్ఎస్ పార్టీ వద్దని 100 మీటర్ల గోతిలో పాతి పెట్టినా కెటిఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదని కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ ఎద్దేవా చేశారు. విద్యుత్ వ్యవస్థలో వేల కోట్లు దుర్వినియోగం చేసి మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు కరెంట్ బిల్లుల కట్టొద్దని మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలను ఆదరించి ప్రజా పాలన తీసుకొచ్చిన ప్రజలకు ఆరు గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి కూడా కచ్చితంగా అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, ఇచ్చిన హామీలను 10 సంవత్సరాల్లో కూడా పూర్తి చేయని చరిత్ర వారిదని, ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు హామీలను నెరవేర్చిన జడ్ స్పీడున్న ప్రభుత్వమని అన్నారు. కెసిఆర్, కెటిఆర్ స్పీడ్ బ్రేకర్లు ఏమి చేయలేవని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే కేటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా, కారు కూతలు కూసినా కాంగ్రెస్ పార్టీ 14 సీట్లను గెలుచుకుంటుందని, బిఆర్ఎస్ మూడో స్థానంలోనే ఉంటుందని జోస్యం చెప్పారు.




# గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని వినతి

**జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :**

దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని నిర్మించింది డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండా అవమానిస్తున్నారని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జేరిపోతుల పరుశరామ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న గత ప్రధానులు, ముఖ్యమంత్రి ప్రభుత్వ అధికారులు అంబేద్కర్ చిత్రపాన్ని పెట్టకుండా జాతీయజెండాను ఎగురవేశారని, ఈ అంశాన్ని



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి ప్రభుత్వం దీనిపై సర్క్యులర్ తీసుకవచ్చి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీచేయాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, మల్లురవి లకు హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందచేయడం జరిగిందని తెలిపారు. గతంలో న్యాయస్థానం జిల్లాపరిషత్ పోలీస్‌స్టేషన్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం వల్ల ఆమరణ నిరాహారదక్షను అంబేద్కర్ విగ్రహం వద్దచేయగా ప్రజాప్రతినిధులు, అధికారులు దీనిని అమలు జరిగేలా చూస్తామని జనగామ జిల్లా కలెక్టర్ సర్క్యులర్ జారీచేయడం జరిగిందని ఆవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆదేశాలు ఇచ్చినప్పుడే అమలు జరుగుతుందన్నారు. ఆళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్లు ఎన్నిక

**చంద్రుగొండ, జనవరి 21 - ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మండల నూతన పాలకవర్గ సభ్యులను, జిల్లా ఈసీ మెంబర్లు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్లను ఆదివారం ఎన్నుకున్నారు. చంద్రుగొండ మండల అధ్యక్షుడిగా పసుమర్తి శేషగిరి, చంద్రుగొండ మండల సెక్రటరీ కొదుమూరు జనార్ధన్, కోశాధికారిగా దూపకుంట్ల రామారావు, ఉపాధ్యక్షులుగా లగడపాటి వెంకట రంగారావు, మండల ఆర్యవైశ్య సభ్యులు కొండా సతీష్, మోటమర్రి కాంతారావు, కంచర్ల కృష్ణప్రసాద్, లగడపాటి నాగేశ్వరరావు, వనమా సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సంకా శంకర్, వైస్ ప్రెసిడెంట్‌గా కుక్కడపు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా పద్మనాభుని కృష్ణారావులను ఎన్నుకున్నారు.

## అన్ని గ్రామాల్లో వికసిత్ భారత్ కార్యక్రమాలు

**చుంచుపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని పంచాయతీలు, గ్రామాల్లో బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి మోడీ దేశం యొక్క అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఈ దేశంలో మరుగునపడిన ఎన్నో జటిల సమస్యలను పరిష్కారం చూపించి ముందుకు తీసుకెళ్తున్నారని మండల బీజేపీ అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు అన్నారు. అన్ని గ్రామాల్లో విసకిత్ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు విద్యానగర్ కాలనీ, మద్యాహ్నం 3 గంటలకు విద్యానగర్, 23వ తేదీన నందాతండా, ప్రశాంతినగర్, 24వ తేదీన 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, 25వ తేదీన రుద్రంపూర్, ధన్బాద్ పంచాయతీల్లో ఉంటుందని చెప్పారు.

## ఇంటింటికీ రాములవారి జెండాలు, అక్షింతలు పంపిణీ

**చుంచుపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:**



మండలంలోని గౌతంపూర్, 8 ఇంక్లైన్ కాలనీల్లో ఇంటింటికీ శ్రీరాములవారి జెండాలతో పాటు రాములవారి తలంబ్రాలు ఆదివారం అందజేశారు. భారీ ఎత్తున నిర్వహించిన కార్యక్రమంలో రాములవారి పాటలతో పాటు ఊరు ఊరంగా సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో రామభక్తులు హిందూ వాదులు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**తరిగొప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :**



మండపలరిధిలోని బొంతగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామాల శివారులో గల ఏడుపోచమ్మల గుడి వద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ వనదేవతల ఆలయ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడుగా కేశిరెడ్డి సురేందర్‌రెడ్డి, చైర్మన్ సభావట్‌రాజు, వైస్‌చైర్మన్ నామ్ శ్రీనివాస్, డైరెక్టర్లు కుర్రె ప్రశాంత్, కర్ణకంటి సాంబరాజు, భూక్య సుమన్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ సభావాట్ రాజు, వైస్‌చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి నెలలో 21నుంచి 24వ తేదీ వరకు జరిగే జాతర భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పనులు జరిపిస్తామని, ఎన్నికకు సహకరించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య జూంలాల్, సర్పంచ్‌లు కమలా రవి, ఇరుమళ్ల బాలమణి, సభావత్ కాళీ, నంద్యానాయక్, భూక్య తిరుపతి, మాజీ చైర్మన్ కుర్రె మల్లయ్య, నామ్ బాలయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కొమ్ముసాయి

**దేవరుప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు కొమ్ముసాయి ఆదివారం హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో స్త్రీ శిశు అభివృద్ధి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## నేడు మండల కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమం

**పాలకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలకేంద్రంలో అయోధ్యలో దశరథుని కుమారుడు శ్రీరాముని అత్యంత పవిత్రమైన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా మండలకేంద్రంలో వర్తక వ్యాపారసంఘం ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రామభక్తులు, హిందూ బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్నదానం స్వీకరించాలని కోరారు.

## ఓటరు నమోదుప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో

**రఘునాథపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :**



18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుజాబితాలో పేరు నమోదు చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రైమరీ స్కూల్ వద్ద నిర్వహించిన ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపును ఆయన పరిశీలించారు. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయనవెంట తహసీల్దార్ పురం యుగంధర్, నాయని కవిత ద్యావర దీప, వాతల శారద తదితరులు పాల్గొన్నారు.

## భూక్య సంగుడు కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేత

**దేవరుప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలోని బోడబండ తండాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకుడు భూక్య మల్లేశ్ తండ్రి భూక్య సంగుడు శనివారం రోజు మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి కార్యకర్తలతో కలిసి ఇంటికి వెళ్లి సంగుడు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, రెడ్డిరాజుల రమేష్, రామచంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు యు.ఉప్పలయ్య, బి.యాకస్వామి, బి.బారాజు, ఎన్.చిన్నవెంకన్న, టి.వెంకన్న, ఆర్.మల్లయ్య, కె.అశోక్, సిహెచ్.ఐలయ్య, ఎల్.రాజా, ఆర్.ఐలయ్య, పి.సోమ, మంగ్యానాయక్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, గ్రామ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్, యూత్ నాయకులు పి.శేఖర్, ప్రవీన్,నిఖిల్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ వారసత్వం పుణికిపుచ్చుకుందాం

**జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :**

లెనిన్ వారసత్వం పుణికిపుచ్చుకుందామని కమ్యునిస్టు శ్రేణులకు ఎంఎల్ పీఐ రెడ్‌ఫ్లాగ్ రాష్ట్ర నేత దొంతి రాజేష్‌కన్నా పిలుపునిచ్చారు. ఆదివారం పాలకురినత నియోజకవర్గం దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం స్టేజీ వద్ద ఉన్న షేక్‌బందగీ స్థూపం దగ్గర వీఐ లెనిన్ మహాశయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. మహాసభలను లెనిన్ శతాబ్ధి ఉత్సవాల నేపథ్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల కమ్యునిస్టు శ్రేణులకు మార్గదర్శి, ఆదదర్శనీయుడన్నారు. కమ్యునిస్టు అందరూ నూతన ఉత్సాహంతో పనిచేయాలని రాజేష్‌కన్నా కమ్యునిస్టు శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాన్యపు భుజేందర్, ఎండి.కాశీం, జిల్లా నాయకులు సారయ్య, ఎండి.పాషా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల వెంకటయ్యకు పుత్రవియోగం

**- పరామర్శించిన పలువురు ప్రముఖులు**

<u>*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



ప్రముఖ పర్యావరణ వేత్త, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్, విశ్రాంత సింగరేణి అధికారి మొక్కల వెంకటయ్య కుమారుడు రాయినగేష్‌కుమార్ (45) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ప్రకృతి ప్రేమికుడు వెంకటయ్య సుపరిచితుడు కావడంతో కొత్తగూడెం ఎస్‌సీబీ నగర్‌లో ఆయన ఇంటి వద్ద విషాదఛాయలు అలముకున్నాయి. వెంకటయ్య, లక్ష్మీ దంపతులను పలువురు ప్రముఖులు పరామర్శించి మృతుడు నగేష్‌కు ఘన నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో టీజీవో జిల్లా అద్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, డీపీఆర్‌వో శీలం శ్రీనివాస్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ సముజ్వల, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమున్నత, భారత ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ తెలంగాణ సహాయ అధికారి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు జేబి శౌరి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకుడు అప్పారావు, ప్రముఖ కవి, రచయిత బల్లెం సామ్యూల్, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, డీజీఎం చంద్రశేఖర్, తెలంగాణ టుడే ఉమ్మడి జిల్లాల ఇంచార్జ జేమ్స్ అడ్విన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వార్డు కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మి, పట్టణంలోని ప్రముఖ వైద్యులు జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ శ్యామలాంబ, డాక్టర్ నరేందర్, డాక్టర్ ఇరుకు బాబురావు, ఆర్అండ్‌బీఈఈ భీమ్లా, కార్మిక సంఘాల నాయకులు దమ్మాలపాటి శేషయ్య, రజాక్, కాపు కృష్ణ, వీరస్వామి, వెంకట్, గుత్తుల శ్రీనివాస్, గౌస్, వెంకటయ్య, సతీష్, శిరీష, నిలవేణి, సిరి, బోయినపల్లి సురేష్, కూరపాటి సుదర్శన్ రాజు, గుత్తుల శ్రీనివాస్, శ్రీరంగం సంపత్, పర్వీన్, బండి విజయ్, దస్తగిరి, బాలు, భూపేష్, తూముల శ్రీనివాస్, నబీ సాహెబ్, బండి విజయభాస్కర్, ముత్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ టాలెంట్ పరీక్షలో చిన్నారి ప్రతిభ

<u>*పాల్వంచ, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



ఈ నెల 20న యూనిఫైడ్ కౌన్సిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ పరీక్షలో ఆలిండియా మొదటి స్థానాన్ని పాల్వంచ మండలం జగన్నాథపురంకు చెందిన మాన్విక్‌రత్నం కైవసం చేసుకున్నాడు. నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో ప్రీ ప్రైమరీ చదువుతున్న చిన్నారి మంచి ప్రతిభ కనపర్చినందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## లెనిన్ పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి ఆదర్శం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

<u>*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



లెనిన్ అందించి పోరాట స్ఫూర్తి , తెగింపు ప్రపంచానికి నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యదర్శులకు స్ఫూర్తిదాయకం అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పేర్కొన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ శత వర్ధంతిని ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులిర్పంచారు. నూరేళ్ల కిందట అస్తమించిన లెనిన్ మార్క్ సిద్ధాంతాన్ని మరింత ఆధునీకరించడమే కాక అమలు చేసి తొలి విప్లవం తీసుకొచ్చిన దీశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, జాహెద్, రాము, లింగేష్, బాజోజు రవి, జే.శ్రీను, రజనీకుమార్‌లు పాల్గొన్నారు.

## గిరిజనతండాల్లో మారుమోగిన శ్రీరామస్మరణం

<u>*లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>

శ్రీరామ జగదభిరామ... ఓ రామ శ్రీరామ నీ నామం ఎంతో రుచిరా అంటూ ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల పెద్దతండా గ్రామంలో అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సోమవారం అయోధ్య నగరంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా పురస్కరించుకొని శ్రీరాముని సన్నిధిలో చేరిన అక్షింతలన్నీ దేశ వ్యాప్తంగా అందరి ప్రజలకు చేరాలని అకాంక్షిస్తూ గిరిజన ప్రజలకు ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ బదావతవ్ రాంకోటి, ఎంపీపీ భూక్యా సోనా, లక్ష్మణ్, పెద్దతండా రామాలయ చైర్మన్ భూక్యా కిషన్, దుబు, గుగులోత్ రూప్లా నాయక్, అజ్మీరా మోహన్‌లు పాల్గొన్నారు.

## త్రివేణిలో మోటివేషన్ ప్రోగ్రాం

<u>*లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



మండలంలోని త్రివేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. మోటివేటర్‌గా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, మూడుసార్లు గిన్నిస్‌బుక్ రికార్డు విజేత డాక్టర్ వంగీపురం శ్రీనాదచారీ పాల్గొని పిల్లలకు జీవితంలో సాధించాల్సిన విజయాలను ఎలా సాధించాలో మెలకువలను తెల్పుతూ వివిధ రకాల వారి జీవిత చరిత్రలను వివరించారు. గత ఏడాది పదో తరగతిలో 10 జీపీఏలు సాధించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, వీరేంద్ర చౌదరి, పాఠశాల సీఏసీ నటరాజ్, సీఆర్‌వో మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, రాంమూర్తి, మంజుల పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

<u>*పాల్వంచ అర్బన్, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



పాల్వంచ పట్టణ శివారు ఆనందాపురం హిల్‌వ్యూ రిసార్ట్స్‌లో 1978 సంవత్సరంలో పదవ తరగతి, 1980లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అభిమాంతో పలకరించుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆటలు ఆడి పాటలు పాడి కామెడి స్కిట్స్‌లో అందరూ పాల్గొన్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి దాదాపు 80 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంంలో కాల్వ భాస్కర్, యాకూబ్ పాషా, సుభాని, రమేష్, సుందర్‌రాజన్, ఉషారాణి, రుక్మిణి, లోరా, రమేష్, సుందర్ రాజన్, ఇంటూరి తదితరులు పాల్గొన్నారు.




## రామాలయాల్లో ప్రత్యేక పూజలు

<u>*లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



అయోధ్యలో సోమవారం బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షితలను అశోక్‌నగర్‌లో వేంచేసిన రామాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. జై శ్రీరామ్... జైజై శ్రీరామ్ అంటూ భక్తులు నినదించారు. అయోధ్యలో జరిగే ఈ ప్రతిష్ట మహోత్సవంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, శిరీష, వసంత, పుష్పలత, పద్మ, రేఖ, రేణుక, లావణ్య, కుమారి, రజిని, చలమల్ల సత్యం, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి అయోధ్య ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రంగా కిరణ్

<u>*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>



జాగృతి అయోద్య సన్నివేశాలతో రూపొందించిన ప్రత్యేక సంచికను ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, ఆర్ఎస్ఎస్ ఖమ్మం విభాగ్ కార్యవాహక చెవురి రామచంద్రరావులు ఆవిష్కరించారు. అయోధ్య సమస్య దాని పుట్టుపూర్వోత్తరాలు పరిష్కారం అయ్యే వరకు హిందువులు ఏ విధంగా పోరాటాలు చేశారు, ఉద్యమాలు ఏ విధంగా సాగాయి, కరసేవ కార్యక్రమాలు, వారు చేసిన త్యాగాలు సాధుసంతులు, వీహెచ్‌పీ ఉద్యమాన్ని ముందుండి ఏ విధంగా నడిపించిందనే అంశాలను తెలియపరుస్తూ ఈ సంచిక ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు నాగేశ్వరరావు, చిలుకూరి రమేష్, నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాసరావు, ధన్‌సింగ్, గొడుగు శ్రీధర్, కొండి ప్రభాకర్, సందీప్‌రెడ్డి, గోపమ్మలు పాల్గొన్నారు.



## వ్యాపారస్తుల ఆధ్వర్యంలో అన్నదానం

<u>*కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:*</u>

అమావాస్య అన్నదాన కార్యకమ్రంలో భాగంగా కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా ఉన్న వ్యాపారస్తులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాల్గొని అన్నదానం చేశారు. నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్‌బాబు, కంభంపాటి రమేష్,గునిపాటి ఆనంద్, మిట్టపల్లి పాండురంగారావు, ఆబీద్, కొదుమూరి శ్రీనివాసరావు, మొరిశెట్టి భవాని ప్రసాద్, వెంకటేశ్వరరావు, నరేంద్రుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కౌగిట్లో గులాబీ గుత్తేదార్లు ?

**మొదలుకాని పనులకు టెంకాయ కొట్టేందుకు రెడి**

**"జారె" పై కత్తులు నూరినవారిదే ఇక్కడా పైచేయి**

**కష్టపడ్డ కార్యకర్తలే బకరాలా**

**అగ్రిమెంట్లు అయినందున వారికే హక్కులుంటాయి**

**ఆదిలోనే చెలరేగులున్న అసమ్మతి సెగలు**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ అబ్యర్థి జారె.ఆదినారాయణ విజయాన్ని అడ్డుకునేందుకు నానా తంటాలు పడ్డ కరుడుగట్టిన గుత్తేదార్లే కొందరిప్పుడు కాంగ్రెస్ కౌగిట్లో ఇమిడిపోయేందుకు సర్వం సిద్ధమైనట్లు ధృవపడని వార్తలు తెలియజేస్తున్నాయి. ఇదే నిజమైతే అధికార కాంగ్రెస్‌లో కల్లోలం మొదలవుతుంది, నిజానికి ఈ కాంట్రాక్టర్లు బిఆర్ఎస్ తరఫున ఎన్ని చేతబడులు చేయాలో అన్నీ చేశారు. పైసా ప్రయోజనం ఆశించకుండా ముప్పన్నేల సర్కార్ ఏర్పాటుకి చమటోడ్చిన సగటు కార్యకర్త "ఇది నిజం కాకూడదని కోరుకుంటున్నాడు". నిజమే.,జండా మోసిన వారికి చివరికి మిగిలేది ఏ కాలంలోనూ శూన్యమే. పెద్దలు, పెద్దపెద్ద శ్రీమంతులు వీళ్ళు ఏ పార్టీలో ఉన్నా.,వీళ్ళకి అన్నిచోట్లా కనకపు సింహాసనమే. ఈనాడూ అదే ప్రహసనం. దీంతో కాంగ్రెస్ కోసం పాటుపడ్డ యువత అగ్రహోదగ్రులవుతున్నది. ఇదెక్కడి న్యాయమంటూ గొంతెత్తి నిరసిస్తున్నది. ఐతే ఇది చాలా సున్నిత అంశం. కాంట్రాక్టర్లు., వారు ఏ పార్టీలో ఉన్నా.,వారికీ కొన్ని హక్కులుంటాయి. అందులో మరోవాదనకు తావుండదు. గత ప్రభుత్వ చరమాంకంలో ఈ గుత్తేదార్లు వర్కులను న్యాయబద్ధంగానే పొందారు. అగ్రిమెంట్లు అయ్యాక ప్రభుత్వం పోయింది. సరే అంత మాత్రాన వీరి న్యాయమైన హక్కులను కూడా కాపాడాల్సిన అవసరం ఉంది. దీనిమీద మేం అందిస్తున్న ప్రత్యేక కథనం ఏ ఒక్కరికీ అనుకూలమో ప్రతికూలమో కాదు.

**కాంగ్రెస్ కౌగిట్లో గులాబీ గుత్తేదార్లు :**

అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని కొన్ని ప్రధాన మండలాల్లో.,బిఆర్ఎస్ కి బహిరంగంగా పనిచేసిన కొందరు కాంట్రాక్టర్లు కాంగ్రెస్ కౌగిట్లో ఇమిడిపోయేందుకు తాంభూలాలు పుచ్చేసుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ వర్కులు నేటికీ మొదలుకాలేదు. ఈక్రమంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈమధ్యన ఒక ప్రకటన చేశారు. ప్రారంభం కాని వాటిని ఆపేయాలని అన్నట్లుగా కొన్ని పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి. దీంతో ఈ కాంట్రాక్టర్లకు మరో మార్గం లేక.,కాంగ్రెస్ ముందు మోకరిల్లక తప్పింది కాదు. ఒకరకంగా సరెండర్ అయినట్లే. మొన్నటి ఎన్నికల్లో వీళ్ళు జారె ఓటమికి కత్తులు నూరారు. ఆ విషయాలు కాంగ్రెస్ కార్యకర్తలందరికీ తెలుసు. వీళ్ళ వల్ల చాలా ఇబ్బందులు పడ్డారు. తీరా మళ్లీ ఈ వ్యక్తులే ఇక్కడా తిష్ఠ వేస్తే సహజంగానే బాధితులు వ్యతిరేకిస్తారు. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గంలోని ఆ రెండు ప్రధాన మండలాల్లో కాంగ్రెస్‌లో అలజడి మొదలయింది. మనమెంత చేసినా ఇక్కడ డబ్బున్నవాడితే రాజ్యం అంటూ వాళ్ళు నొసలు చిట్లిస్తున్నారు.

**కోడి పందాల అంశంలోనూ అసంతృప్తి :**

మొన్న సంక్రాంతి పండగరోజుల్లో కోడి పందాల విషయంలోనూ నిర్బంధం కొనసాగిందని, జూదాలనేవి చట్టవిరుద్ధమే అయినా కొన్ని తప్పవని., చూసీచూడనట్లు పోతుండటం అనాదిగా ఉన్నదేనని, అయినా పనిగట్టుకుని మా మనోభావాలపై దెబ్బకొట్టారని చాలామంది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభాతవార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఓ రాష్ట్రస్థాయి ప్రముఖుడి పెత్తనం మితిమీరుతున్నదని.,నోరు తెరిచి అడుక్కున్నా ఏమీ చేయలేని వ్యవస్థ మాకెందుకనే నిర్వేదం అలుముకున్నదని ఆ సగటు కార్యకర్తలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఐతే ఇది ఆమోదయోగ్యం కాదుగానీ.,సాంప్రదాయం మాత్రమే. భారత అత్యున్నతన్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా కోడిపందాలను "ట్రెడిషన్" గా మాత్రమే చూడమన్నది. వాటి కాళ్ళకు కత్తులు కట్టి హింసించడం, గాంబ్లింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని తెగేసి చెప్పేసింది. సరే ఇదొక అంశం దీనికితోడు ఇలాంటి అసమానతలెన్నో బోలెడున్నాయి. ప్రభాతవార్త ప్రతీ అడుగులోనూ కార్యకర్త వెంటే ఉంటుంది. పాలకులు సరిదిద్దుకునే దిశగా ప్రయత్నాలు చేయకపోతే పార్లమెంట్ ఎన్నికలకు దూరం ఇంకెంతో లేదు.

**కాంట్రాక్టర్లకూ హక్కులుంటాయి :**

గుత్తేదార్లు ఏపార్టీలో ఉన్నా, వారు సాధించుకున్న కాంట్రాక్టు వర్కుల విషయంలో ప్రభుత్వపరమైన నిర్బంధం ఉండకూడదు.

వాళ్ళు ఇప్పటికే అగ్రిమెంట్లుమీద ఉన్నారు కాబట్టి, చట్టబద్ధ హక్కులు కూడా సంక్రమిస్తాయి. అంతేకాదు అనుభవమున్న వీరిద్వారా వర్కుల్లో నాణ్యతా దక్కుతుందనే అభిప్రాయాలున్నాయి. ఎంఎల్ఏ లు కూడా వీరిని రాజకీయంగా అడ్డుకోవడం మూలంగా అది ఒకరకంగా అభివృద్ధికి శరాఘాతం అవుతుంది కదా. అందువల్ల ఇటు కాంట్రాక్టర్లకూ ఇబ్బంది కలుగకూడదు. అలా అని కాంగ్రెస్ కోసం అహర్నిశలు శ్రమించిన వారు సమిధలు కాకుండా పాలకులు పాలకులు బ్యాలెన్స్ చేయాల్సిందే. సమన్వయంతో పనిచేస్తూ సమస్యల తీవ్రత పెరగకుండా మళ్ళీ ఎన్నికల నాటికి వీళ్ళు వేస్ట్ అనే దుస్థితి తెచ్చుకోకుండా కాపాడుకోవాల్సిందే.

**బిఆర్ఎస్ కాంట్రాక్టర్ల పనులపై నిఘా పెడతాం : కార్యకర్తలు**

ఇదిలా ఉంటే ఇక్కడే మరో ఆసక్తికర పర్యవసానం చోటుచేసుకుంది. కొందరు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు దీనిపై కొన్ని నిర్ణయాలు చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ బిఆర్ఎస్ కాంట్రాక్టర్లు వర్కులు కొనసాగించాల్సి వస్తేకనుక ప్రతీ గ్రామంలో అక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు అనుక్షణం పనుల నాణ్యతపై కన్నేసి ఉంచేలా అప్రమత్తమవ్వాలని పిలుపునిచ్చారు. ఆమేరకు సంబంధిత ప్రభుత్వ శాఖలవద్ద కాంట్రాక్టుల-కాంట్రాక్టర్ల సమాచారాన్ని సేకరించే పనిలో పడ్డారు.

# ఘనంగా రాములవారి రథయాత్ర





**- వేలాదిగా పాల్గొన్న భక్తజనం**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**పాల్వంచ, జనవరి 21 - ప్రభాతవార్త:**

అయోధ్య రామాలయంలో బాలరాముని పున: ప్రరతిష్ట కార్యక్రమం సందర్భంగా ఒకరోజు ముందుగా పాల్వంచలో అద్భుతమైన కొన్ని వేల మందితో శ్రీరామ రథయాత్ర ఘనంగా జరిగింది. పాల్వంచ అల్లూరిసెంటర్ నుంచి నటరాజ్ సెంటర్ వరకు, నటరాజ్ సెంటర్ నుంచి మార్కెట్ పురవీధుల నుంచి రాజీవ్‌గాంధీ మార్కెట్ నుంచి బస్టాండ్ సెంటర్, అయ్యప్ప స్వామి దేవాలయం దాక, భక్తుల శ్రీరామ నామస్మరణతో భరతనాట్యంతో కోలాట బృందం, అయ్యవార్లు వేద పఠనం చేస్తుండగా రథయాత్ర సాగింధి. ఈ రథయాత్రలు ముందు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో సీఐ వినయ్‌కుమార్, ఎస్సై రాము తమ సిబ్బందితో బందోబస్తు నర్విహించారు. శ్రీరామసేన వాహిని తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. వీహెచ్‌పీ, వరనతక సంఘం, వనిత వాసవీ క్లబ్, ఆర్ఎస్ఎస్, అన్ని ఆలయాల కమిటీలు, సత్సంగం, సత్యసాయి సేవా సంస్థ, ఇంకా అనేక సంస్థలు, సేవాదళ్ వారు పాల్గొన్నారు. కమిటీ నిర్వాహకులు వేణు అయ్యగారు, ఆరుట్ల లక్ష్మణ్, చలువాది ప్రకాష్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, ఆనంద్‌కుమార్ ఆచార్యులు, భరత్‌కుమార్ చార్యులు, నగేష్‌కుమార్ చార్యులు, దారం ఎనివాస్, బచ్చు శ్రీనివాస్, దోమల ప్రవీణ్, ఆనంద్, చింతా నాగరాజు, కమలాకర్, పెండ్యాల రోజాలక్ష్మీ, కోలాటం శ్రీలక్ష్మీ, చెరుకూరి పార్వతి, బ్యాంకుచారీలు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జిలు, లాయర్లకు క్రికెట్ టోర్నమెంట్

**కొత్తగూడెం లీగల్, జనవరి 21 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పోటలను ప్రారంభించారు. బౌలింగ్, బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపర్చారు. రుద్రంపూర్‌లోని పాలలచ్చమ్మ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరుగగా జడ్జిలు, న్యాయవాదులు ఉల్లాసంగా, ఉత్సాహంగా కొద్దిసేపు గడిపారు. గ్రౌండ్‌ను ప్రత్యేకంగా సుందరంగా తీర్చిదిద్దిన జీఎం శాలెంరాజును, అధికారులను జిల్లా జడ్జి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, సింగరేణి కాలరీస్ యాక్టింగ్ జీఎం రవీందర్, జీకేవోసీ పీవో శ్రీరమేష్, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, గౌతంఖని ఓసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యం

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్**

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:**



బహుజన్ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ హాల్‌లో అసెంబ్లీ అధ్యక్షుడు శనిగరపు నిరంజన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు, శుద్ధమైన మంచినీరు అందించడంలో అదే విధంగా కనీస అవసరాలైన, విద్య వైద్యం అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శించారు. జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనుల హక్కులను స్వేచ్ఛను అగ్రవర్ణ పాలకులు కాలరాస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 జనరల్ అసెంబ్లీ స్థానాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, భవిష్యత్తులో జరగనున్న పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కలవాలని కోరారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్‌రావు, యర్రంశెట్టి రాజేశ్వరి, సాయి, నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్ పాల్గొన్నారు.

## భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దుటమే మోడీ లక్ష్యం

**- మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి**

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:**




భారతదేశాన్ని విశ్వగురువుగా కీర్తించడమే నరేంద్రమోడీ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని కొత్తగూడెం సూపర్‌బజార్‌లో ఏర్పాటు చేసిన వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలపటమే ప్రధాని మోడీ లక్ష్యమని, ఆ దిశగా గత పది సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని నేడు 5వ స్థానంలోకి తీసుకొచ్చారని, 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ఒక్కరోజు కూడా సెలవు లేకుండా రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రతీ పేదవాడికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, ఎల్‌డీఎం, వివిధ బ్యాంకుల అధికారులు, వైద్య సిబ్బంది జల్లారపు శ్రీనివాస్, నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా భారీ బైక్ ర్యాలీ





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సోమవారం అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండు దగ్గర ప్రాంతంలో ఉన్న ఎన్ఎస్పి రామాలయం దగ్గర నుండి రామభక్తులు, విశ్వహిందూ పరిషత్, వెంకటేశ్వర, కృష్ణ, అన్ని భక్త బృందాలతో ఖమ్మం నగరం మొత్తం కూడా రామానామంతో మారుమోగుతూ భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ ఎన్ఎస్పి రామాలయం బస్టాండ్, రాపర్తి నగర్ సెంటర్, జండాల్ సెంటర్, సాయిబాబా టెంపుల్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మయూరి సెంటర్, వినోద్ మహల్, ఓల్డ్ క్లబ్ రోడ్, రైల్వే స్టేషన్, పాత మున్సిపాలిటీ ఆఫీసర్, జీవీ మాల్, ప్రభాస్ టాకీస్ సెంటర్, విజయలక్ష్మి హాస్పిటల్, గాంధీ పార్క్, ముత్యాలమ్మ గుడి, అబ్దుల్ కలాం సెంటర్, బోనకల్ క్రాస్ రోడ్, చెరువు బజార్, ఆంజనేయ స్వామి, మమత రోడ్, ఇందిరానగర్ సెంటర్, డిస్ట్రిక్ట్ కోర్ట్, ఇల్లందు క్రాస్ రోడ్, జల ఆంజనేయ స్వామి టెంపుల్, జడ్పీ సెంటర్, ఓల్డ్ ఎల్ఐసీ ఆఫీస్, రేవతి సెంటర్, నరసింహస్వామి గుడి, సరిత క్లినిక్ సెంటర్, గుట్టయ్య సెంటర్, ఏసీపీ ఆఫీసర్, ఎస్సార్ అండ్ బీజీఎన్ఆర్ కాలేజీ, ఇల్లెందు రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్టీఓ ఆఫీస్, ఎన్ఎస్పి రామాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆత్మీయ హిందూ బంధువులు, యువకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్రను విజయవంతం చేశారు.






## తల్లాడ జిన్నింగ్ మిల్లులో ఏం జరుగుతుంది...?

- సిసిఐ బయ్యర్ మిల్లు యజమానుల మధ్య వార్
- మధ్యలో నలుగుతున్న మార్కెటింగ్ శాఖ అధికారులు
- కలెక్టర్ చొరవ చూపాలని రైతుల విజ్ఞప్తి

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త

రైతు పండించిన పత్తికి మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వివాదాలకు కేంద్ర బిందువు కాగా జిన్నింగ్ మిల్లులో నెల రోజుల నుండి ఏమి జరుగుతుందని సర్వత్రా ఆశక్తి నెలకొంది. కొనుగోళ్ళు ప్రారంభించిన నెల రోజుల వ్యవధిలో పదిహేను రోజులు సిసిఐ బయ్యర్ కొనుగోళ్ళు నిలిపివేయగా జిన్నింగ్ మిల్లు యజమానులు నాణ్యత లేని పత్తిని కొనుగోలు చేసేందుకు ఉత్సాహం చూపుతుండగా మార్కెటింగ్ శాఖ అధికారులు మధ్యలో ఆడ కత్తెరలు, పోకచెక్కల నలుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఆర్భాటంగా గత నెలలో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని బయ్యర్ ప్రారంభించగా రైతులు తమ పత్తి పంటకు మద్దతు ధర లభిస్తుందని, ఆశించగా ఆ ఆశలు కొద్ది రోజుల్లోనే అడియాశలయ్యాయి. సిసిఐ కేంద్రంలో బయ్యర్‌కు మిల్లు యజమానులకు మధ్య వార్ కొనసాగుతుండగా రైతులు ప్రేక్షకపాత్ర పోషించగా కొందరు దళారులు మిల్లు యజమానులతో కుమ్మక్కై వివాదాలు సృష్టిస్తున్నారని బయ్యర్ ఆరోపిస్తుండగా బయ్యరే పత్తిని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని మిల్లు యజమానులు ఆరోపిస్తుండటంతో సిసిఐ ఆధ్వర్యంలో నడుతుస్తున్న జిన్నింగ్ మిల్లులో ఏం జరుగుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధిక లాభాల కోసం మిల్లు యజమానులే కాసుల కోసం కక్కుర్తి పడుతూ, నాణ్యత లేని పత్తిని కొనుగోలు చేయాలని బయ్యర్‌పై ఒత్తిడి తెస్తుండగా బయ్యర్ కూడా తనకు అనుకూలంగా ఉన్న మరో ముగ్గురిని ఏర్పాటు చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఇద్దరి మధ్య భవిష్యత్తులో తల్లాడకు సిసిఐ కేంద్రం మంజూరు ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదు. కొనుగోలు కేంద్రంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## ఖమ్మం ఏఎస్పీ మౌనికను మర్యాదపూర్వకంగా కలిసిన పాకాల దుర్గాప్రసాద్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఖమ్మం ఏఎస్పీగా బాధ్యతలు తీసుకున్న పోరిక మౌనిక ఐపీఎస్‌ను ఐటీసీ పీఎస్‌పీడీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఆదివారం ఖమ్మం పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ .. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత మట్టిలో వెలసిన విలువైన మాణిక్యం పోరిక మౌనిక అని కొనియాడారు. మౌనిక దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచల స్థానికురాలు కావడం హర్షణీయమన్నారు. యువత చదువు అనే మార్గాన్ని ఎంచుకుని వారిని విజయం తప్పకుండా వరిస్తుందని మౌనిక నిరూపించిందని అభినందించారు. మన జీవన అభ్యున్నతిని సాధించే మార్గంలో ఎన్ని వడిదుడుకులు వచ్చినా కెరీర్ విషయంలో అనుకున్న గమ్యాన్ని చేరుకుంటే ఆ జీవితం ధన్యం అని నేను ప్రగాఢంగా నమ్ముతానని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

## కార్మిక వర్గ విప్లవం సాధించడానికి లెనిన్ స్ఫూర్తిగా తీసుకోవాలి




### -గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ శత వర్ధంతి సభను ఆదివారం జనవరి 21వ తేదీన ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలు లెనిన్ చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, లెనిన్ పెట్టుబడిదారీ దేశమైన రష్యాలో కార్మిక వర్గాన్ని, పేద ప్రజలను మెజారిటీని చైతన్య పరిచి, జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి అక్టోబర్ విప్లవాన్ని సాధించారని అన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ దోపిడీ విధానాన్ని కుల దోయడానికి కార్మిక వర్గం, రైతు కూలీలు, పీడిత ప్రజలు ఏకం కావాలని సోషలిజాన్ని భారతదేశంలో నెలకొల్పటానికి ప్రజల సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామయ్య, ఆవుల అశోక్, పిఒడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శిరోమణి, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఆజాద్, నగర కార్యదర్శి డి.చందు, పీడీయోస్ జిల్లా కార్యదర్శి బి.వెంకటేష్, టూ టౌన్ కార్యదర్శి ఎస్కే సత్తార్మియా, అశోక్, ప్రసాదు, అనిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ లైట్‌లు పంపిణీ

అశ్వారావుపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త:

ఎల్ఎస్ఎం క్రిష్టియన్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెన్నాపురం గ్రామంలో గల ఆదివాసీ కుటుంబాలకు ఆదివారం సోలార్ లైట్‌లు పంపిణీ చేయడం జరిగింది. లివింగ్ సాక్రిఫైజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ దేవ సహాయం ఆధ్వర్యంలో ఒక్కో కిట్ రూ.3200ల విలువ చేసే సోలార్ కిట్‌లను 27 కుటుంబాల వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ ప్రేమ కుమారి, జక్కుల రాంబాబు, వెస్లీ, తాటి సురేష్, క్రిష్, సువార్త, రాజు పాల్గొన్నారు.

## క్రీడల్లోలాగానే ఉత్పత్తిలోనూ టీమ్ స్పిరిట్ చూపించాలి : జీఎం

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త21:




క్రీడల్లో పాల్గొనే కార్మికులకు, ఉద్యోగులకు జీఎం జాన్ ఆనంద్ స్పోర్ట్స్ డ్రస్ మెటీరియల్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భం అయన మాట్లాడుతూ,వివిధ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు వారి టీమ్‌ను గెలుపొందించుకునేందుకు టీమ్ స్పిరిట్‌ను చూపిస్తారని అదే విధంగ సంస్థకు మంచి పేరు దిలలదొంచిదితేచ్చేందుకు కార్మికులు,ఉద్యోగులు అదే తరహా టీమ్ స్పిరిట్‌ను ప్రదర్శించి సంస్థ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధికమించాలని జీఎం వారికి సూచించారు ఈ కార్యక్రమంలో అదికారులు మల్లారవు మల్లయ్య, గిరిధర్‌రావు, మోహన్‌రావు, ధనుంజయిరెడ్డి, సాయిస్వరూప్, శ్రీనివాస్, బాలాజీ పాల్గొన్నారు.




# కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో లెనిన్ ప్రత్యేక స్థానం

## -సీపీఎం జిల్లా నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :*

ప్రజాస్వామ్య పునాదులపై కమ్యూనిస్టు పార్టీ నిర్మించడంలో లెనిన్‌ది ప్రత్యేక స్థానం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, గద్దల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) లెనిన్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా పార్టీ నాయకులు రేపాకుల శ్రీనివాస్, గద్దల శ్రీనివాస్, మండల కార్యదర్శి కొడిశాల రాములు లెనిన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. విప్లవ



సిద్ధాంతాలు లేకుండా విప్లవం ఉందని అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మిక వర్గానికి పార్టీ తప్ప మరో ఆయుధం లేదన్నారు. సీపీఎం నాయకులు సత్రపల్లి సాంబశివరావు, దామల్ల లెనిన్ బాబు, సూర్యనారాయణ, శ్రీకాంత్, దేవేందర్, సందీప్, నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :*




మణుగూరు మండల కేంద్రంలో ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్‌వోలు కొత్త ఓటరు నమోదు నిర్వహించారు. మీ సేవా ద్వారా, ఓటరు హెల్‌లైన్ యాప్, తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ అక్షింతలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :*



మణుగూరు మండల కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ఆదివారం అయోధ్య శ్రీరామ అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామదండు ఆధ్వర్యంలో అంక్షింతలు పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ పర్యవేక్షణలో ఏరియా అధికారులు భద్రాద్రి స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ వేడుకలకు తరలి వచ్చే విద్యార్థులకు,చ సింగరేణీయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## లయన్స్ షుగర్ పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :*



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో డయాబెటిక్ ప్రోగ్రామ్‌లో భాగంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల రమేష్ కుమార్, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :*

మణుగూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం, బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావాలని కోరారు. శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీస్వామి వారి శోభ యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ముమ్మరంగా యాసంగి వరినాట్లు

*అశ్వాపురం,జనవరి21,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని ప్రధాన సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద యాసంగి వరినాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.వానాకాలం వరికోతల ఆరంభంలో చెరువులో 14అడుగుల నీరు వుండగా మిచాంగ్ తుఫాన్‌కు మూడు అడుగుల నీరు చేరడంతో నీటి సామర్థ్యం 17అడుగులకు చేరింది.చెరువు నీటి సామర్థ్యాన్ని పరిశీలించిన ఆయకట్టు కమిటిసభ్యులు యాసంగి సాగుకు ఊరవాయ కాలువ కిందవున్న 1600ఎకరాలకు సాగునీరు విడుదల చేసేందుకు రైతులతో కలసి తీర్మానం చేశారు.దీంతో రైతులు యాసంగి సాగులో నిమగ్నమయ్యారు.యాసంగి వరినాట్లు ముమ్మరం కావడంతో స్థానిక కూలీలతోపాటు ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి గుంటూరు జిల్లాలకు చెందిన వ్యవసాయ కూలీలు పనులలో బిజీ అయ్యారు.

## కురుమలు అన్నిరంగాలలో రాణించాలి

*జనగామ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త :*



కురుమలు అన్ని రంగాలలో రాణించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్దె సిద్దిలింగం అన్నారు. జనగామ జిల్లా వడ్లకొండ గ్రామ కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కురుమలు అన్నిరంగాలలో రాణించాలని, విద్య, ఉపాధి, రాజకీయ సామాజిక ఆర్థికరంగాలలో బలోపేతం కావాలని వీటితోపాటు సమాజ సేవలో కూడా ముందువరుసలో ఉండాలని యువతను కోరారు. కార్యక్రమంలో కురుమసంఘం అధ్యక్షులు గొరిగె యుగేంధర్, మోటో ఎల్లయ్య పెద్దకురుమ, గౌరవ అధ్యక్షులు గొరిగె రమేష్, మోటె సత్యం, మోటె రాజు, జి.కుశాకర్, బి.సత్తయ్య, కె.రమేష్, జూకంటి రాజు, అశోక్, రవి, యల్లేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

*అశ్వాపురం,జనవరి21,ప్రభాతవార్త.*



కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతిపల్లెకు తెలియజేసేందుకు 1000మంది ఉద్యోగులతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ భగవాన్ బిర్సా ముండా జయంతిరోజు నవంబర్ 15న ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఆదివారం మొండికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మల్లెలమడుగు రామచంద్రాపురం గ్రామ పంచాయతీలలో మొబైల్ వ్యాన్‌లో అమర్చిన డిజిటల్ డిస్‌ప్లే ద్వారా ప్రదర్శన నిర్వహించారు.దేశంలోని పేద బడుగు బలహీనవర్గాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తన సందేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తమ బాధ్యతలను సమర్దవంతంగా నిర్వహిస్తామని నిరుపేదల అభివృద్ధికి తోడ్పడుతామని అధికారులు ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి మల్లెలమడుగు మాజీ సర్పంచ్ సర్గం బాలనర్సయ్య యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎం మోహన్‌రావు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మల్లెలమడుగు రామచంద్రాపురం గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లాలోని గీతానగర్‌లో ఉన్న ఏబీవీ ఉన్నత పాఠశాలలో, వడ్లకొండ ఉన్నత పాఠశాలలో జనవరి 21న ఫారం-6కు సంబంధించి కొత్త ఓట్ల నమోదు ప్రక్రియపై ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు సూచనలు చేశారు. ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నకిలీ ఓటర్లను గుర్తించి జాబితానుంచి తొలగించాలన్నారు. అలాగే ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ హక్కులు కాలరాస్తే ఊరుకోం

### జాకారం సర్పంచ్ దాసరి రమేష్



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని జాకారం సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. జాకారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ జాకారం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టమ్మ దేవాలయం టెండర్స్ గురించి సంబంధిత అధికారులైన ఆర్డీవో, ఎంఆర్వో, డీఎల్‌పిఓ, ఎంపీడీఓ, ఎంపీఓ, పోలీస్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, జాకారం గ్రామపంచాయతీ పాలకవర్గం, జాకారం తెనుగు పూజారులు, నాయకపోడు పూజారుల సమక్షంలో చర్చలు జరిగి తీర్మాణం చేసి అధికారుల ఆదేశాల మేరకు టెండరు ప్రకటన ఇవ్వగా అధికారులను గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని వ్యతిరేకిస్తూ ములుగు నాయకపోడులు పత్రికా ప్రకటనలు ఇవ్వడం దారుణమని అన్నారు. గత నెలరోజులుగా లక్షలాది భక్తులు కోరిన కోర్కెలు నెరవేరాలని గట్టమ్మ తల్లికి కానుకల రూపంలో బంగారు, వెండి, విదేశీ కరెన్సీ, స్వదేశీ నగదు డబ్బులు వేస్తే ప్రభుత్వానికి ఎలాంటి లెక్కలు చెప్పకుండా దోచుకోవడమే కాకుండా కొబ్బరి కాయలు, బెల్లం చట్టవిరుద్దంగా అమ్ముకొనుటకు అలవాటు పడి సంవత్సరంలో 23 నెలలు కూడా వారేదోచుకుంటూ ఒక్క నెల టెండర్ పెడితే ఓర్వలేకపోతున్నారంటే అది ఎంత వరకు సమంజసమని ఆయన తెలిపారు. నాయకపోడు సంఘం ములుగు వారు కావాలని గ్రామపంచాయతీ పాలకవర్గంపై, డివిజనల్ పంచాయతీ అధికారిణి టార్గెట్ చేస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. గతంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ముందు చట్ట విరుద్ధంగా ధర్నాలు చేశారని, ఇది సరికాదని తెలిపారు.

# ములుగులో దుకాణాలలో తూనికల కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు

### తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు

### జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ ఇ.శ్రీలత




**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సంత జరుగుతున్న సమయంలో కూరగాయల దుకాణాలు, మాంస విక్రయ దుకాణాలు, చేపల విక్రయ దుకాణాలను, కిరాణా షాపులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ ఇ. శ్రీలత ఆధ్వర్యంలో ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇనుప పౌన్ తూకం బాట్‌లను వాడాలని, త్రాసులను చెక్ చేయించుకొని ముద్రలు వేసిన కాంటాలను, బరువులను మాత్రమే వాడాలని వ్యాపారులను హెచ్చరించారు. చేపల విక్రయ దుకాణా లలో తనిఖీలు చేయగా, తక్కువ తూకం ఉన్న తూకం రాళ్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. కొనుగోలుదారులు సరియైన ధర చెల్లిస్తున్న సందర్భంలో సమానమైన విలువ తూకం వేయాలని, వ్యాపారులను హెచ్చరించారు. ఎలాక్ట్రానిక్ కాంటాలను, బరువులను తప్పని సరిగా రెన్యువల్ చేయించుకొని ముద్రలు వేయించుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల నిర్వహణలో తూనికలు కొలతలు శాఖ టెక్నికల్ అసిస్టెంట్ ఎం.ఎ హఫీజ్, ఇతర సిబ్బంది తో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య, కోశాధికారి సంగ రంజిత్ సభ్యులు వినియోగదారులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ త్రివిక్రం శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి

### కెజికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవి గౌడ్




**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** గుంటూరు కారం సినిమాలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు దోపిడి, పీడనకు వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపిన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్ పాత్రల్ల చిత్రీకరించిన డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్స్, లెనిన్‌లు నిరంకుశ పెట్టుబడి దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవకారులని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తులను విలన్‌లుగా చిత్రీకరించడం డైరెక్టర్‌కు తగదని, సెన్సార్ బోర్డు స్పందించి వెంటనే సినిమా లోని విలన్స్ పేర్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి తేజ, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన

### మంత్రి డా. సీతక్క తనయుడు సూర్య



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను మంత్రి సీతక్క కుమారుడు సూర్య ప్రారంభించారు. ములుగు, దేవగిరిపట్నం మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ను కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని, క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు. ఇరు జట్లు పోటీ పడగా దేవగిరిపట్నం జట్టు 12 ఓవర్లలో 69 పరుగులు సాధించగా రెండవ బ్యాటింగ్ చేపట్టిన ములుగు జట్టు 46 పరుగులకు ఆలౌట్ కాగా దేవగిరిపట్నం జట్టు విజయం సాధించింది. ఈ పోటీలకు గాను ఈ నెల 25 వ తేదీన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయనున్నట్లు నిర్వహకులు ఆదర్శ యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, బీసీ సెల్ కోశాధికారి ఓడ రాజు, వర్కింగ్ యూత్ మండల అధ్యక్షులు బండి మధు, నియోజకవర్గ ఇంచార్జీ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ బోయిని రాజు, అఫ్రోజ్, ఆదర్శ యూత్ సభ్యులు ఉల్లెరావు సాయి, గుగ్గిళ్ల సుజన్, శ్రవణ్, అఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త21:**




సింగరేణి పాఠశాలలో పదో తరగతి వరుకు విద్యను అభ్యసించిన 1998-99(బి సెక్షన్) బ్యాంచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 23 ఏళ్ళ తరువాత ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగ వారు ఒకరిని ఒకరు ఆప్యాయంగ పలుకరించుకున్నారు. దాదాపుగా అందురు ఒకే పాఠశాలలో పదేళ్ళ పాటు విద్యను అభ్యసించిన వీరు వారి తీపి, చిలిపి జ్ఞపకాలను నెమరు వేసకున్నారు. విద్యార్థి దశలో చేసిన కొంటె పనులను గుర్తుకు చేసుకోని ఆనందంగా గడిపారు. ప్రస్తుతం ఎవరు ఎవరు ఈ స్థాయిలో ఉన్నారో, వారి కుటుంబ జీవన విధానం పై కాసేపు చర్చించుకున్నారు. అనంతరం అనాడు విద్యా బుద్దులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగ సత్కరించారు.

# సీతారాముల ఊరేగింపు

**ఇల్లందు,రూరల్,జనవరి, ప్రబాతవార్త21:**



అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి అయిన సందర్భంగ ఈ నెల 22న బాలరాముడి ప్రతిష్ఠాప సందర్భంగ సత్యనారయణ పూరం నాగులమీరా దర్గా షరీఫ్‌లో కొలువై ఉన్న సీతారాముల వెండి విగ్రహాలను ఊరేగించారు. ఇక్కడ తయారు చేసిన పిండి వంటలను, అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను సత్యనారయణపూరంలోని కోదండరామాలయంలో ఆనాడు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలతో పాటు అక్షింతలను పంపిణి చేయన్నుట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు. ఇదిఇలా ఉండగ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యాక్రమాలను నిర్వహించి వీరిలో చక్కని ప్రదర్శన కనబర్చిన వారిక బహుమతులు అందజేయన్నుట్లు తెలిపారు.






# పేటలో ఆధ్యాత్మిక శోభ

### ప్రత్యేక కార్యక్రమాలకు సిద్ధమౌతున్న ఆలయాలు

### రామసేతు జెండాలు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, జనవరి 21 (ప్రభాతవార్త):**

అఖండ భారతావని ఎదురు చూస్తున్న అద్భుత ఘట్టం 500 ఏళ్ళ నాటి నిరీక్షణకు జరపబడుతున్న అయధ్య శ్రీరామ జన్మభూమి శ్రీబాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన అక్షింతలు ఇప్పటికే హిందుబంధువుల కుటుంబాలకు చేరుకోవడం జరిగింది. కాగా పట్టణంలోని రామాలయం,



ఆంజనేయ స్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంతో పాటు హిందు స్మశాన వాటిక వద్ద గల శివుని విగ్రహాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. రామాలయం కాషాయ జెండాలను నింపారు. హిందు సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ సేతు జెండాల పంపిణీ కార్యక్రమాన్ని జై శ్రీరామ్ నినాదాలతో భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఇదిలా ఉండగా శ్రీరాముని ప్రతిష్ఠ పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 108 శ్రీరామ నామాలు వ్రాసేందుకు ఏర్పాట్లు, అయోధ్యల జరిగే కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. అదే విధంగా రామనామ జపం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొని కార్యమాలను విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని దేవస్థాన కమిటీ కోరింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**దమ్మపేట ఏజెన్సీ, జనవరి 21, (ప్రభాతవార్త):**



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పార్కులగండి ఆశ్రమ పాఠశాలలో తాను చదువుకున్న విద్యార్థులను ఆదివారం కలిశారు. 1997-98 విద్యాసంవత్సరం మండలంలోని పార్కులగడండి ఆశ్రమ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులతో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు విద్యాబుద్దులు నేర్పినటువంటి గురువులను స్మరించుకుంటూ వారు నేర్పిన క్రమశిక్షణే తమ ఉన్నత స్థితికి కారణమైందని కొనియాడారు.అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గెలుపు పట్ల మిత్రులు జ్ఞాపికను అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రులతో సంతోషంగా గడిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**మునగాల, జనవరి 21 (ప్రభాతవార్త)**

రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయి స్టేజి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన మచ్చ శంకర్, మచ్చ పాండులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ఎదురుగా వచ్చిన మరొక ద్విచక్రవాహనం పరస్పరం ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన శంకర్, పాండులను సూర్యాపేట ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

## తేజ విద్యార్థుల వినూత్న ప్రదర్శన

**కోదాడ రూరల్, జనవరి 21 (ప్రభాతవార్త)**



శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరం నిర్మించి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరగనున్న క్రమంలో ఆదివారం స్థానిక తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో జై శ్రీరామ్ ఆకారంలో కూర్చుని దేశ ప్రజలందరికీ శ్రీరామ మందిర ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటి రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ సోమానాయక్, పిఇటి గణేష్, ఉపాధ్యాయులు రాంమూర్తి, నవ్య, గోపి, రఘు, ఎస్ఎల్ఎన్ యూస్సీ, పాఠశాల సెక్రటరీ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు శిబిరం

**మునగాల, జనవరి 21 (ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఓటర్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారి నుండి ఫారం - 6 ద్వారా ఓటర్ నమోదు ధరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ

**నడిగూడెం, జనవరి 21 (ప్రభాతవార్త**



నేడు అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బృందావనపురం గ్రామంలో ఆదివారం ఇంటింటికి అక్షింతలను రామ భక్తులు పంపిణీ చేశారు. నేడు శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అక్షింతలు తీసుకోని వారికి పంపిణీ చేశారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించి అక్షింతల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు పాల్గొన్నారు.

## హరే రామనామ సంకీర్తనతో మారుమోగిన వాయిలసింగారం

**అనంతగిరి, జనవరి 21 (ప్రభాతవార్త**

మండల పరిధిలోని వాయిలసింగారం రామాలయంలో హరే రామ నామ సంకీర్తనతో మారుమోగి గ్రామం మొత్తం రామమయంగా మారింది.



సోమవారం అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో 24 గంటల హరే రామ సంకీర్తన రామాలయంలో పూజారి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాములూరి పార్వతి, గద్దె సరళ, పగిడి రాణి, దాములూరి సత్యనారాయణ, పగిడి నాగయ్య, గద్దె శ్రీనివాసరావు, చుండూరు నారాయణ, పగిడి రామారావు, లక్ష్మణ్‌రావు, బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు, పగిడి వెంకటేశ్వర్లు, ఉదయ, సూర్య, వంశీ, సంధ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కోదాడ రూరల్, జనవరి 21 (ప్రభాతవార్త**



స్థానిక కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1985-88 బ్యాచ్ బిఎస్సీ(ఎంపిసి, బిజెడ్‌సి) గ్రూప్‌ల విద్యార్థులు ఆదివారం కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మూడున్నర దశాబ్దాల అనంతరం వివిధ రంగాల్లో స్థిరపడిన స్నేహితులు గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, భరతారావు, జోసెఫ్ కుట్టి, సత్యనారాయణ, శర్మ, విజయకుమార్, పద్మావతి, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పాండురంగారావు, నారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు ఎస్ఎస్‌రావు, రాజారాం, మారుతి, యాకూబ్‌అలీ, జానకి, కరుణ, రాజశ్రీ, శైలజ, రజని, నీరజ, కిరణ్మయి, కమలకుమారి, మేరీ, ఇందిర, భారతి, అరుణ, జి.వి శ్రీనివాసరెడ్డి, మోహనరావు, గోపిరెడ్డి, నారపరెడ్డి, వేదాద్రి, వెంకటేశ్వరరావు, రాజు, కృష్ణయ్య, రామకృష్ణ, పాండరయ్య, శ్రీనివాస్, శ్రీనాథ్, ప్రభాకర్, బాబురావు, కుటుంబరావు, వెంకటనర్సయ్య, పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, జనవరి 21 (ప్రభాతవార్త**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. శ్రీ కోదండరామస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ షిర్డిసాయిబాబా తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. హిందువుల ఆరాధ్య దైవం ఆదర్శ రాముని అండదండలు, అనుగ్రహం పొందేందుకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. ఈ మేరకు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలన్నీ ఇంటింటికి పంపిణీ చేశారు. సదరు అక్షింతలను ఇళ్లల్లోని దేవుడి గుళ్లలో ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేస్తున్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సదరు అక్షింతలను శిరస్సుపై వేసుకుని శ్రీరాముడి అనుగ్రహం పొందనున్నారు. ఆలయాల్లో కూడా హరే రామనామ సంకీర్తనను 108 సార్లు ఆలపించనున్నారు. ఇళ్లల్లో ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రాత్రి వేళ ఐదు దీపాలను వెలిగించేందుకు సిద్ధమవుతున్నారు. కొన్నేళ్ల తరువాత అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆలయాల కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సమస్యలు పరిష్కారానికి కృషి

## ప్రభుత్వ పథకాలతో

## ప్రాముఖ్యత ఇస్తా : వైరా ఎమ్మెల్యే



కారేపల్లి,జనవరి 21,, ప్రభాతవార్త :

జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపుతానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కారేపల్లి మండలం విలేకరుల బృందం ఎమ్మెల్యే స్వగృహం కొత్తగూడెంలో కలిసింది. ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ అభయహస్తం 6గ్యారంటీల పథకాలలో జర్నలిస్టులకు ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతూ జర్నలిస్టులు వైరా ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మార్చిలోపు జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలలో జర్నలిస్టులకు ప్రాముఖ్యత దక్కేలా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సమస్యలు తనకు తెలుసని వాటి పరిష్కారంకు ముఖ్యమంత్రి స్థాయి వరకు తీసుకువెళ్ళి పరిస్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కారేపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు బిమవరపు శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కోశాధికారి పాలిక శ్రీనివాసన, గౌరవాధ్యక్షులు అనంతారపు వెంకటాచారి, సహాయ కార్యదర్శి తేళ్ళ శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు కొండపల్ల వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి కృష్ణ, కొత్తూరి శ్రీనివాసరావు, బానోత్ బాలు, గుడెల్లి శ్రీనివాస్, బాదావత్ రాము, చిన్ని ప్రవీణ్, జంగ నరేష్, కాంగ్రెస్ నాయకులు మేదరి వీరప్రతాప్ (టోనీ), గుగులోత్ భీముడు, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారిని ఆశీర్వదించిన నేతలు

కారేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :



సింగరేణి మండలం పొలంపల్లి గ్రామానిఇక చెందిన (ఆర్మీ జవాన్), గొగ్గెల హరికృష్ణ, సంపూర్ణల కుమార్తె విష్ణుప్రియ ఓణిల ఫంక్షన్‌కు నేతలు హజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, పోలంపల్లి టూ విజయం లేదా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అజ్మీర వీరునాయక్, మాజీ విద్యా వాలంటీర్ ఆనంద్, తాతయ్య గొగ్గెల రాములు, దూలమ్మ, హరికృష్ణ, రాజు, కుమార్, రవి, రాందాస్, టీచర్ మెట్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు అనేక సదుపాయాలు అందించాం

వైరా,జనవరి21,ప్రభాతవార్త:



అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన అన్ని వసతులు అందించామని విడిజిటు వసతులు కల్పించినట్లయితే చిన్నారులను భావిభారత నిర్మాతలుగా తీర్చిదిద్దవచ్చని యలన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధు, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన దుద్దుపూడి అంగన్‌వాడీ కేంద్రం నందు తెల్లాకుల సందీప్, శైలజ దంపతుల కుమారెనత పాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి ఐరన్ ర్యాక్, విద్యార్థుల విద్యాభివృద్ధి పెంపొందించడానికి అవసరమయ్యే టీచింగ్ మెటీరియల్‌ను అందజేస్తూ వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, తాడికొండ రాము, చింతోజు నాగేశ్వరరావు, సీత, కన్యదారి హనుమాయమ్మ, కట్ల సురేష్, పులి కృష్ణార్జున్‌రావు, తెల్లాకుల సందీప్, శైలజ, పాన్యశ్రీ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు అరుణ, గ్రామస్థులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి: తెల్లాకుల సందీప్, శైలజ

వైరా,జనవరి21,ప్రభాతవార్త:



సేవా కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములై వారికి చేతనైనంత చేయూత అందించి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని తెల్లాకుల సందీప్, శైలజ దంపతులు అన్నారు. ఆదివారం వారి కూతురు పాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాలొనగన్న తెల్లాకుల సందీప్, శైలజ దంపతులు మాట్లాడుతూ మనం సంపాదించిన దానిలో మన స్థాయికి తగ్గ విధంగా చేయూత అందించాలని అది మనకు ఎంతో సంతృప్తినిస్తుందని, అదేవిధంగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని అన్నారు. కూతురు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చేయూత అందించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

### పట్టభద్రుల ములుగు జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి



ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవడానికి డిగ్రీ ఆపై చదివిన వ్యక్తులు ఓటు నమోదు చేసుకోవాలని పట్టభద్రుల ములుగు జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల నాయకులు కుమార్ పాడియా, రేలా విజయ్, బుర్రి దేవెందర్, పోరిక కిశోర్, రాంచరణ్, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి

తాడ్వాయి ప్రభాతవార్త:



తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఊకె వీరస్వామి(50) సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఊకే బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బేడ నాగజ్యోతి రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఒకే మౌనిక, మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు, చెన్నూరి కన్నయ్య, చేల సారయ్య, ఒకే నాగేశ్వరరావు, ఊకే సమ్మక్క, చెన్నూరు వెంకన్న, చెన్నూరి నర్సయ్య, దూలం చంద్రయ్య, ఊకే జగన్, కోరం రాంబాబు, ఉకే రమేష్, రషీద్, పాయం నారాయణ, సాగర్, జన్న ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో గ్రంథాలయం ఏర్పాటు

వైరా,జనవరి21,ప్రభాతవార్త:



కొంగర పురుషోత్తం, బిక్కసాని వెంకటరత్నమనమ ధాతృత్వం అభినందనీయం అని రెబ్బవరం పాఠశాల పూర్వ విద్యార్థి కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సర్పంచ్ సాదం రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ కుటుంబ సభ్యుల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఖమ్మం వాస్తవ్యులు, కొంగర పురుషోత్తం రావు, బిక్కసాని వెంకటరత్నమ్మ రెబ్బవరం గ్రామంలో రూ.10లక్షలతో యువతకు, పెద్దలకు, బహుళ ప్రయోజనాల దృష్ట్యా బిక్కసాని వెంకటరత్నమ్మ తల్లిదండ్రులు బిక్కసాని నర్సయ్య, మంగమనమ జ్ఞాపకార్థం గ్రంథాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామమని రెబ్బవరం పూర్వ విద్యార్థి కొండబాల కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం గ్రామంలోని పెద్దల సమక్షంలో ఈ గ్రంథాలయం అందుబాటులో తీసుకొచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మరికొందరికి స్ఫూర్తిదాయం కలగాలని గ్రామంలో ఉన్నటువంటి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రముఖులు,యువత, పెద్దలు హర్షం వెలిబుచ్చుతూ ఆర్థిక సహకారం అందజేసినట వెంకటరత్నంని కొంగర పురుషోత్తం గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిక్కసాని సీతయ్య, బిక్కసాని దామోదర్‌రావు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మోత్కూరు మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు,యలమద్ది వెంకటేశ్వర్లు,వైవి, సయ్యద్ షఫి, వెలిసెట్టి నర్సింహారావు, మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దాసరి దానియేలు, గుత్తా శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, కొండబోలు వెంకటేశ్వరరావు, త్రిపురనేని జానకి, బోస్, చావా రమేష్‌బాబు, వై.నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిరంగంలో యువత రాణించాలి : ఎమ్మెల్యే

నర్సింహులపేట, జనవరి 21, ప్రభాతవార్త

స్వయం ఉపాధిరంగంలో యువత రాణించాలని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్నేహా సూఫర్ మార్కేట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ....యువత తాను ఎంచుకున్న రంగంలో లక్ష్యంతో ముందుకెళ్తూ,జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు రామకృష్ణ,లోక్య తండ ఉపసర్పంచ్ రామోజీ,నిర్వాహాకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించండి

*తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ను ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. ఆదివారం తల్లాడ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు నివాసం వద్ద జరిగిన సమావేశంలో దండు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలు గాలికి వదిలి, దేవుడి పేరుతో, రాముడు పేరుతో ఈ దేశాన్ని విచ్చిన్నం చేయటం కోసం ప్రయత్నం చేస్తుందని, కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని చీల్చే కుట్రలో భాగంగా అయోధ్య రామమందిరం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మోడిని ఓడించడమే ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉరుసు రమేష్, సీనియర్ నాయకులు తమ్మర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి స్వర్ణ రాయప్ప, మహిళా సమైక్య మండల నాయకులు గుగులోతు నాగమణి, మహిళా డివిజన్ నాయకులు ఎస్కె. రంజాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర ప్లైవుడ్ సెంటర్‌లో షార్ట్ సర్క్యూట్

*నల్లగొండ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న విఘ్నేశ్వర ప్లైవుడ్ సెంటర్‌లో ఆదివారం షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకుంది. ఆదివారం సెలవు కావడంతో షాపును మధ్యాహ్నం వరకు తెరిచి మూసి వేశారు. సాయంత్రం సమయంలో షాపులో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు షాపు నిర్వాహ కులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చి చూసే సరికి షాపులో న్న సామాగ్రి సగభాగం కాలిపోయింది. వెంటనే ఫైర్ స్టేషన్‌ను సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్‌తో షాపులోని సామాగ్రి కాలిపోవడంతో రూ.25లక్షల వరకు నష్టం జరిగినట్లు షాపు యజమాని పోలోజు రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి ఆదుకోగలరని బాధితుడు రామకృష్ణ విలపిస్తూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.


# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*

చిట్యాల జెడ్పి ఉన్నత పాఠశాలలో 1993 94 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనంను ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి సంఘటనలు ఒకరితో మరొకరు పంచు కున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులు యాదయ్య, గోవర్ధనచారి, మల్లికార్జున్, నర్సింహ్మాచారిలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొనుగోటి నాగేశ్వర్‌రావు, తోకల సత్తిరెడ్డి, చింతపల్లి నర్సింహ్మా, తిరుపాల యాదగిరి, మన్నెం సైదులు, యేళ్ళ చంద్రశేఖర్, ఇబ్రహీం, పోశబోయిన సైదమ్మ, ఇమ్మడి జ్యోతి, మంజుల, నాగమణి, శ్రీవిద్య తదితరులు ఉన్నారు.

# జిల్లా అధ్యక్షున్ని కలిసిన నాయకులు

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని చిట్యాలకు చెందిన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈకార్య క్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాసశ్రీనివాస్, బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి, చికెలమెట్ల అశోక్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్, చిట్యాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గంజిగోవర్ధన్, జయారపు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# పెనుబల్లిలో లెనిన్ శత వర్ధంతి సభ

*పెనుబల్లి, జనవరి 21, ప్రభాతవార్త*




మండల కేంద్రమైన పెనుబల్లిలోని చలమాల సూర్యనారాయణ భవనంలో లెనిన్ శత వర్ధంతి సభ నిర్వహించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు టి. రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తొలుత లెనిన్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల నాయకులు నల్లమల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, కండే సత్యం, మిట్టపల్లి నాగమణి, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి, పోతిని కోరయ్య, సీతారాములు తదితరులు పాల్గొని లెనిన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్

*తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త*



ఓటర్ నమోదు కోసం ఎలక్షన్ కమీషన్ ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో తహశీల్దార్ వి. రవికుమార్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై బిఎల్వోల పాత్రే కీలకమని వెల్లడించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆర్ఐలు యం. భాస్కర్, ఎస్. శ్రీనివాసా చారితో కలిసి మండలంలోని మల్లారం, తల్లాడ, నారాయణపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి బిఎల్వోల చేత సమాచారం తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ అసిస్టెంట్ సుజాతతో పాటు బీఎల్వోలు నల్గొండ శ్రీను, వై. సువర్ణ ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ క్యాన్సర్ గడ్డలను తొలగించిన సంజీవని వైద్యబృందం

*దేవరకొండ,21జనవరి,ప్రభాతవార్త:*



డిండి మండలం కొట్ట తండాకు చెందిన మంగ్లీ అనే మహిళ గత కొద్దిరోజులుగా దగ్గు, కడుపునొప్పితో తీవ్ర అస్వస్థతకు గురికాగా, కుటుంబ సభ్యులు దేవరకొండలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కృష్ణను సంప్రదించారు. మంగ్లీకి సంబందిత పరీక్షలు నిర్వహించి కిడ్నీ క్యాన్సర్‌గా గుర్తించారు. అనంతరం అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో లాప్రోస్కోపి నిర్వహించి కిడ్నీ నుండి గడ్డలను తొలగించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షమంగా మంగ్లీ బయటపడినందుకు కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేసి ,డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ప్రాంతమైన దేవరకొండ పట్టణంలోకూడా పెద్ద పెద్ద నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యంత ఆధునిక వైద్యవిధానాలను అనుసరిస్తూ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిసూనత పేద ప్రజలపాలిట సంజీవనిలా మన్ననలు పొందుతున్నందుకు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణను అభినందించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్‌లు వినయ్, యుగంధర్‌రెడినడ, జవహర్, వైద్య సిబ్బంది నాగ, నందు, శాంతి, శివ , తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ నమోదును పరిశీలించిన తహశీల్దార్

*కల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ పులి సాంబశివుడు ఆదివారం తనిఖీలు చేసి, సలహాలు, సూచనలు చేశారు. 63 పోలింగ్ కేంద్రాలలో బిఎల్వోలు పాల్గొని చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలు దరఖాస్తులను స్వీకరించారు. ఆదివారం చేర్పులు 23, తొలగింపులు 10, సవరణలు 83 దరఖాస్తులు అందాయని వివరించారు. సోమవారం కూడా దరఖాస్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్హత కలిగిన యువతీ యువకులు, ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహశీల్దార్ వివరించారు.

# కల్లూరు మండలంలో కళ కళలాడుతున్న శ్రీరాముని జెండాలు

*కల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త*



అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంతో కల్లూరులోని గృహాలు, ఆలయాలు, జాతీయ రహదారిపై శ్రీరాముని జెండాలు కళకళలాడుతూ దర్శనమిస్తున్నాయి. సుమారుగా జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేరా మైకులను ఏర్పాటు చేసి, జైశ్రీరామ్ రాముని పాటలతో భక్తి ఉప్పొంగిపోతుంది. ఈ సందర్భంగా గ్రామాలలో దేవాలయాల ఆవరణలలో అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్య క్రమాలకు సిద్ధమయ్యారు. కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో ప్రత్యేక పూజలకు భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలోని ఇళ్ళ ముందు గోడలకు జైశ్రీరామ్ అంటూ వాల్ రైటింగ్ రాసుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త*

వారంతా చిన్ననాటి స్నేమితులు ఒకే చోట చదువుకునాన్రు. పదో తరగతి పూర్తి అయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 18 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని అనుభవం. కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-2006 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఫ్రైడ్ రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సమ్మేళనం నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇందిరా, పూర్వ విద్యార్థులు కనుకబోయిన కిషోర్, కడెం కృష్ణకుమార్, బాలక్రిష్ణ, కడెం కుమార్, నరేష్, మున్నా, మహేష్, విజయకుమార్‌గౌడ్, అనిత, భార్గవి, నస్రీన్, అనూష, స్వప్న, మానస, గీత, ప్రగతి, లావణ్య, పారిజాత, కల్పన, సుమలత, అమరావతి, గణేష్ తదితరులున్నారు.

# మేడారం సమ్మక్క, సారలమ్మ మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కోరం కనయ్య

## డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,మండల కాంగ్రెస్ శ్రేణులు

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం మేడారం సమ్మక్క,సారలమ్మని ఆదివారం దర్శనం చేసుకుని మొక్కలు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రపంచంలో అతిపెద్దదైన మేడారం సమ్మక్క, సారలక్క జాతరకు దేశం నలుమూలల నుండి దాదాపు కోటి మందికి పైగా హాజరు అవుతారని, ఈ జాతర కార్యక్రమం వచ్చే నెల 21నుండి ప్రారంభమవుతుందని,తెలంగాణ ప్రభుత్వం మేడారం అభివృద్ధికి, జాతర సందర్భంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా సౌకర్యాలు భారీగా ఏర్పాటు చేసిందని అన్నారు.ఎన్నో మహిమలు కలిగిన చల్లని తల్లి తెలంగాణ వన దేవతను ప్రజలంతా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, ఏపూరి మహేందర్ కుమార్,ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,



కొండాయిగూడెం మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్‌హెచ్‌పిఎస్ మండలాధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, బానోత్ నర్సింహానాయక్,మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బత్తుల వీరబాబు,మద్దిని నరసింహారావు,ఏపూరి మల్లి ఖార్జున్,మాజీ ఎంపిపి మాలోత్ సరిరాంనాయక్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మాలోత్ బావ్‌సింగ్,నల్లమోతు వెంకట నర్సయ్య,మాలోత్ ప్రేమ్‌కుమార్,బాలు,తంగిళ్లపల్లి తిరుప తయ్య ,ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చిన లెనిన్

## లెనిన్ ఉద్యమ స్ఫూర్తితో పాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం...

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:

ప్రపంచంలోని సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చి విప్లవ విజయాన్ని సాధించగలిగింది ఒక లెనిన్ మాత్రమేనని సీపీఐ ఎంఎల్‌మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్ అన్నారు.లెనిన్ శతవర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఆదివారం లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.అ నంతరం మాట్లాడుతూ.... ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామిక భావాలు వికసించడం, నేడు ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాల మధ్య యుద్ధాలు మొదలై ఏకధ్రువ ప్రపంచం నుండి బహుళ ధ్రువ ప్రపంచంలోకొచ్చి మార్కెట్‌లో పోటీ వ్యవస్థ పెరిగిపోయి దేశాల మధ్య అంతర్యుద్ధాలు 3వ ప్రపంచ యుద్ధానికి దారి తీసే పరిస్థితిని సామ్రాజ్యవాద దేశాలు తీసుకొస్తున్నాయని విమర్శించారు.దోపిడీ ప్రభుత్వాల స్థానంలో




ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని ఈ ఏర్పాటు కొరకు కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలని విప్లవ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ విప్లవ ఉద్యమానికి లెనిన్ అన్వాయించుకున్న భౌతిక పరిస్థితి ఆదర్శం కావాలని, లెనిన్ జీవితమే ఒక ఆదర్శమని, ఆ వెలుగులో ప్రతి కమ్యూనిస్టు విప్లవకారుడు పనిచేయాలని,అదే లెనిన్‌కు నిజంగా మనం అర్పించే నివాళి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు పగిడిపల్లి సర్వయ్య, వీరయ్య, శంకర్, నగేష్, మహేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా మేదర నాగేశ్వరరావు,అధ్యక్షులుగా ఎస్‌కె షాకీర్, ఉపాధ్యక్షులుగా బి.రాజేష్, కోశాధికారి గా ఏ.సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా ఆళ్ళ సురేష్, ఉప కార్యదర్శిగా కె.నరేందర్, సహాయ కార్యదర్శిగా ఎన్.సందీప్, ఈసీ మెంబర్లుగా మేకల నాగేశ్వరరావు, గొట్టం మురళి, ఏ.నరేష్, భూక్యా కాశీరంలను ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్




హన్మంతరావు పాల్గొన్నారు.నూతన కార్యవర్గం ను అభినందించారు.కాగా సంఘ అభివృద్ధికి,ఎలక్ట్రీషన్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన అధ్యక్షులు షాకీర్,ప్రధాన కార్యదర్శి సురేష్ స్పష్టం చేశారు.తమ కృషికి అందరు సహకరించాలని కోరా రు.అందరిస హకారం,కృషి వలన లక్ష్యం సిద్ధిస్తుందన్నారు.

# రామకృష్ణాపురం ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

## నేడు ఎల్‌ఈడి స్క్రీన్ పై రామ మందిరం ప్రతిష్ట మహోత్సవం ప్రత్యక్ష ప్రసారం

భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో వేంచేసి ఉన్న సువర్చల సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అయోధ్య శ్రీరామ మందిరం దివ్య ప్రతిష్ట మహోత్సవంను పురస్కరించుకొని సోమవారం దేవాలయంలో 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, శ్రీరామ జయ రామ జయజయ రామ నామ భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి ఆదివారం తెలిపారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.అనంతరం ఎల్‌ఈడీ స్క్రీన్ పై రామ మందిరం



ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారం దేవాలయంలో జరుగుతుందని వెల్లడించారు.




# ప్రకృతి వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటులో భాగస్వాములు కావాలి

నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:



ప్రకృతి వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ప్రముఖ గాంధేయవాది మండలి బుద్ధప్రసాదు పిలుపు నిచ్చారు. దేశంలో ప్రకృతి వైద్యంను ఆచరించిన తొలి వ్యక్తి పూజ్య మహత్మాగాంధీ అని ఆయన చెప్పారు. ప్రకృతి వైద్యంను ఉద్యమం లాగ ప్రజలలోకి తీసుకు వెళ్తున్న ప్రకృతి వైద్యులు డాక్టర్ పద్మ,రామచంద్ర దంపతులు అభినందనీయులని ఆయన అన్నారు. ఆదివారం నేలకొండపల్లి లోని బౌద్ధమహాస్థూపం ఎదురుగా ఉన్న సిద్దార్ధ యోగ విద్యాలయం నందు జాతీయ ప్రకృతి ఆరోగ్య సమ్మేళనంను నిర్వహించారు. ఈ సమ్మేళనాన్ని ముఖ్యఅతిధి ఏపి మాజీ ఉపసభాపతి, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాదు, ప్రముఖ దివంగత వైద్యులు బోడేపూడి శేషయ్య సతీమణి రామంతో కల్సి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వైద్య విజ్ఞాన నిఘంటువును ఆవిష్కరించారు. అంతకు ము ందు సాంప్రదాయ వ్యవసాయ విధాన ప్రచారకర్త జయరామ్ జండాను ఎగురవేసారు. ముఖ్యఅతిధి మండలి బుద్ధప్రసాదు మాట్లాడుతూ తెలుగుజాతి సమాజంలో నేలకొండపల్లికి ప్రత్యేకత ఉందన్నారు. బౌద్ధం, భక్తరామదాసు తర్వాత నేలకొండపల్లి ప్రకృతి వైద్యం చికిత్సలో పేరు గాంచిందన్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ అందుబాటులోకి రాక ముందు మనమంతా ఇలాంటి వ్యాధులకు పెద్దలు ఏమి చెప్పారని వెతికామన్నారు. అలాంటి సమయంలో మనల్ని ప్రకృతి వైద్యమే కాపాడిందన్నారు. ఆధునిక వైద్యం కన్నా మహత్మాగాంధీ ప్రకృతి వైద్యంకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన గుర్తు చేసారు. ప్రకృతిలో మనిషికి ఉపయోగపడని మొక్క లేదన్నారు. డాక్టర్ ఏపిజే అబ్దుల్‌కలామ్ నేషనల్ అవార్డు గ్రహీత, సిద్దార్ధ యోగ విద్యాలయం చైర్మన్, ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ దాదాపు 24ఏళ్ళ క్రితం నేలకొండపల్లి కేంద్రంగా ఇక్కడ ప్రకృతి ఆశ్రమం ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్య చికిత్సలు చేస్తున్నామని వివరించారు. దేశ వ్యాప్తంగా ఎంతో మంది రోగులు దీర్ఘకాల రోగాలైన బిపి, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులు ఇక్కడ ప్రకృతి వైద్యంతో నయం చేసామని ఆయన చెప్పారు. నేలకొండపల్లి కేంద్రంగా ప్రకృతి వైద్య విశ్వవిద్యాలయం స్థాపించి ఆరోగ్య సేవలను, సహజ జీవన విధానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని సంకల్పించినట్లు ఆయన చెప్పారు. మాజీ మంత్రి ఈటెల రాజేందర్ సతీమణి, ప్రముఖ పారిశ్రామికవేత్త జమున మాట్లాడుతూ ప్రకృతి వైద్యంకు వంటిల్లే మూలం కాబట్టి కుటుంబంలోని మహిళలే భాద్యత తీసుకోవాలని ఆమె చెప్పారు. దీని వలన కుటుంబంలో ఎవ్వరికి ఎటువంటి వ్యాధులు రాకుండా ముందే నివారించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ కు చెందిన ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు పలు యోగ ప్రదర్శనలు చేసారు. చరఖా, నూలు యంత్రాలను ప్రదర్శనలో ఉంచారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వంద రకాల దేశవాళీ బియ్యం, నాటు కూరగాయల విత్తనాల స్టాల్స్, వస్త్ర ప్రదర్శన స్టాల్, కూలీ జోట్ బ్యాగుల స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఆరోగ్య నియమాలు, ప్రజలు తినవలసిన పదార్థాలు, తినకూడనివి ప్రకృతి వైద్యులు పద్మ,రామచంద్ర రూపొందించిన డైట్‌షీట్‌లను ప్లెక్సీలుగా ఏర్పాటు చేసారు. పురాతన దేశీయక్రీడ ముల్లక్వాంను బాలబాలికలు ప్రదర్శించడం చూపరులను అమితంగా ఆకట్టుకుంది. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ, సినీగాయని విజయలక్ష్మి తమ పాటలతో అలరించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నాలుగు వేల మంది ఈ సమ్మేళనంకు హజరైనారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీరంగ ప్రముఖులు బలరాంప్రసాదు, గణితశాస్త్ర ప్రముఖులు బసవేశ్వరరావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ బాధ్యులు రాజేశ్వరరెడ్డి, సెన్సార్‌బోర్డు మాజీ సభ్యుడు సంజయకిశోర్, నాగార్జున స్కూల్స్ చైర్మన్ విటల్‌రెడ్డి, ప్రకృతి సాహిత్యకారులు గజ్జెల రామేశ్వరరావు, అరుణోదయ నాగన్న, ప్రయివేటు పాఠశాలల సంఘం ప్రతినిధి పాపన్న, వైద్యులు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యాన్ని నింపే భద్రశ్రీఆరాధన పీఠం

**-భద్రాద్రి రామయ్యను తలపించే మూలవరులు**

**-ప్రత్యేక పూజలందుకుంటున్న రామయ్య**

**-వారసత్వంగా పీఠాన్ని నిర్వహిస్తున్న కోటి రామస్వరూప్**





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి గిరిపై తాతగుడి వద్ద గల దేవస్థాన ప్రధాన అర్చకుడు కోటి రామస్వరూప్ నివాసంలో భద్రశ్రీఆరాధన పీఠం ఏర్పాటు చేశారు. కోటి కృష్ణమాచార్యస్వామి ఈ పీఠంను స్థాపించగా .. వారసత్వంగా కోటి రామస్వరూప్ శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉన్నారు. ఈ పీఠంపై వేంచేసి ఉన్న స్వామి వారి దర్శనం భద్రగిరిపై ఆశీనులు అయిన భద్రాచల శ్రీసీతారామలక్ష్మణులను తలపిస్తుంది.

**-ఆదివారం ప్రత్యేక పూజలు**

భద్రశ్రీ ఆరాధన పీఠంలో గల శ్రీసీతారామలక్ష్మణ స్వామివారికి ప్రధానార్చకులు కోటి రామస్వరూప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, ఆరాధన, అర్చన, శ్రీసుందరకాండ పారాయణ, శ్రీ హనుమద్ చాలీసా పారాయణం అనంతరం అనేక మంది భక్తులు భజన కార్యక్రమాలను చేశారు. సాయంత్రం 5 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఆలయం చుట్టూ గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తుల కోలాటాల, వివిధ సాంస్కృతిక నృత్యాల నడుమ స్వామి వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీపై ఆశీనులు అయిన శ్రీస్వామి వారు భక్తులందరికి దర్శన మిచ్చారు. గిరి ప్రదక్షణ అనంతరం శ్రీస్వామి వారు తాతగుడి ఆలయం వరకు వెళ్ళి తిరిగి పీఠం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ముమ్మరంగా ఓటర్ సవరణ ప్రత్యేక ప్రచార కార్యక్రమం**



**ఖమ్మం,జనవరి 21, ప్రభాతవార్త ః** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రేత్యక ప్రచారంలో బీఎల్‌వోలు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వీపీ గౌతమ్ ఆదివారం తెలిపారు. కలెక్టర్ స్దానిక జిల్లా అటవీ అధికారి కార్యా లయంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా ఈ నెల 20,21వ తేదీలలో నిర్వహి ంచిన ప్రత్యేక ప్రచారంలో ప్రక్రియను పరిశీ లించారు. ఓటరు జాబితాల్లో చనిపోయిన ఓటర్లు, పైగా వయసున్న ఓటర్లు, ఇతర ప్రాం తాలకు వలస వెళ్ళిన ఓటర్లు, చిరునామా మారి న ఓటర్ల పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఉన్న అన్ని పేర్లను పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలపై దృష్టి కేంద్రీకరించాలని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులపై సైతం దృష్టి సారించాలని అన్నారు. బీఎల్‌వోలకు ఎన్ని దరఖాస్తులు వచ్చినది, ఎన్ని పరిష్కరించినది అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌వోలు తమ పరిధి లోని అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీలో ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సిహెచ్ స్వామి, బీఎల్‌వో, తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ చైర్మన్ అవినీతి అక్రమాలపై కేసులు నమోదు చేయాలి

**దొంగ పహాణీలతో భారీగా రుణాలు పొందారు...**

**చైర్మన్ పదవికి అనర్హుడు**

**విలేఖరుల సమాశేశంలో గంగదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు**




**ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త ః** డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు తన పదవిని అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని చైర్మన్ పదవికి అనర్హులుగా ప్రకటించి అతనిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగం డైరెక్టర్లు పాసంగులపాటి లక్ష్మినారాయణ, పొనుగోటి రమేష్‌బాబు, షేక్ బ్రహ్మం, లక్ష్మీదేవిలు ఆదివారం ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... రాయల శేషగిరిరావు తన కుటుంబ సభ్యులకు ఎటువంటి భూమి లేనప్పటికీ దొంగ పహాణీలు సృష్టించి పెద్దఎత్తున రుణాలు తీసుకున్నారని విమర్శించారు. రాయల దయానా భర్త రేవంత్ కుమార్ పేరుతో 3ఎకరాలు, రాయల యమున భర్త రఘునందన్ ఖాతా నెంబర్ 1838తో భారీగా రుణాలు పొందారని, అదే విధంగా రాయల శేషగిరిరావు, రాయల రేవంత్‌కుమార్, రాయల పద్మావతిల పేరులతో రుణాలు పొందారని ఆరోపించారు. జిల్లా సహకార సంఘం బ్యాంకు నుండి 2018 అక్టోబర్ 24న 27లక్షల వాహన రుణం రాయల శేషగిరిరావు పొందారని ఆరోపించారు. ఈ రుణం గత సంత్సరం జనవరి 24లోగా చెల్లించాల్సి ఉండగా, నేటికి ఇంకా రూ. 25లక్షల 93వేల 969లు చెల్లించకుండా ఎగనామం పెట్టాడని అతనికి నోటీసులు ఇచ్చినా కూడా బాకీ చెల్లించలేదని, అధి కాక అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తన పదవిని అంట్టిపెట్టుకొని ప్రజాదనాన్ని కాజేశాడని ఆరోపించారు. దొంగ పహాణీలు సృష్టించి గంగదేవిపాడు సొసైటీలో రుణాలు పొంది విదేశాలకు పారిపోయిన రాయల దయానా భర్త రేవంత్‌కుమార్ పాస్ ఫోటో విసాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడిన రాయల శేషగిరిరావుపై సివిల, క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ పదవికి అనర్హుడని అధికార యంత్రాంగం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కన్నెపోగు రుక్మిణి, జి వెంకట్, వి రాములు, సిహెచ్ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు,అమరవాది గోపాలాకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీకాంత్‌కృష్ణమాచార్యులు, తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ఖమ్మం సీపీ సునీల్‌దత్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ఖమ్మం కమీషనర్ ఆఫ్ పోలీసు సునీల్‌దత్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు ఘన స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి ప్రసాద వితరణ గావించారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు.

## సిహెచ్‌సిలో క్రిటికల్ ఆపరేషన్ విజయవంతం

**అశ్వారావుపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలో గల కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన క్రిటికల్ ఆపరేషన్ విజయవంతమైంది. మండలంలోని జమ్మిగూడెం గ్రామానికి చెందిన కృష్ణవేణి రెండవ కాన్పుకోసం వైద్యశాలకు రాగా వైద్యులు సాదారణ కాన్పు కోసం వైద్యులు ప్రయత్నించారు. అయితే కడుపులో బిడ్డ అడ్డం తిరగడం, మెడలో పేగులు వేసుకొని ఉండటం, బిడ్డ ఉమ్మ నీరు తాగడం, బిడ్డ చుట్టూ సంచికి రంధ్రాలు ఉండటం గమనించిన గైనకాలజిస్టులు డాక్టర్ రాధ రుక్మిణి, కృష్ణవేణిలు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీయాలని అన్నారు. కృష్ణవేణి బంధువులతో మాట్లాడి క్రిటికల్ ఆపరేషన్ కావడంతో సూపరింట్‌డెంట్ విజయ్‌కుమార్ నేతృత్వంలో ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్తు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృష్ణ కాంత్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.